


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

బుధవారం 27 ఆగస్టు 2025

పేజీలు - 08





# ఉపాధి వనరుల ఖిల్లా

# కొప్పర్తి




జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, ఎస్పీ ఈజీ అశోక్ కుమార్‌తో కలిసి కొప్పర్తిలో ఏపీఐఐసీ మెగా ఇండస్ట్రియల్ హబ్ పరిశీలన




# గడువు పెంపు!

బార్ లైసెన్స్ దరఖాస్తులకు ముగిసిన గడువు..

అయినా..ముందుకురాని వ్యాపారులు

29వరకు పొడిగింపు.. 30న లాటరీ

2లో



## పొట్లదుర్తి గ్రామ పెద్దమ్మ తల్లి దేవస్థానం ఆలయ భూముల పరిశీలన

8 లో















# ఉపాధి వనరుల ఖిల్లా కొప్పర్తి

జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, ఎస్పీ ఈజీ అశోక్ కుమార్‌తో కలిసి కొప్పర్తిలో ఏపీఐఐసీ మెగా ఇండస్ట్రియల్ హబ్ పరిశీలన



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** జిల్లాలో ప్రధాన ఉపాధి వనరుల ఖిల్లాగా కొప్పర్తి ఏపీఐఐసీ మెగా ఇండస్ట్రియల్ హబ్ వెలుగొందుతోందని, ఉద్యోగ ఉపాధి అవకాశాలకు కొరత లేదని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్నారు. మంగళవారం కొప్పర్తి లోని దాదాపు 600 ఎకరాల్లో ఏర్పాటైన మెగా ఇండస్ట్రియల్ హబ్‌లో ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్‌ను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ తోకలిసి పరిశీలించారు. సెప్టెంబర్ 2న రాష్ట్ర విద్యాశాఖ, ఐటి శాఖామంత్రి జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా కొప్పర్తి ఇండస్ట్రియల్ పార్కులో నూతనంగా నిర్మించిన ఎగ్జిక్యూటివ్ గెస్ట్ హౌస్‌ను అలాగే నూతనంగా ఏర్పాటైన "టెక్నో డోమ్ ఇండియా ప్రయివేటు లిమిటెడ్", రెడీమేడ్ సూట్స్ తయారు చేసే "టెక్సానా ఇండియా ప్రయివేటు లిమిటెడ్" పరిశ్రమల్లో ప్రొడక్షన్‌ను మంత్రిచే ప్రారంభోత్సవం చేయించే యోచనలో జిల్లా యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. అందులో భాగంగా.. అధునాతన సదుపా యాలతో నిర్మితమైన ఎగ్జిక్యూటివ్ గెస్ట్ హౌస్ తోపాటు ఆయా పరిశ్రమల యూనిట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మంత్రిచే ప్రారంభోత్సవం చేయ డానికి తగిన ఏర్పాట్లపై ఎమ్మెల్యేతో కలిసి సంబంధిత అధికారులకు సూచ నలు ఇచ్చారు. అంతేకాకుండా అక్కడ అవసరమైన భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్పీతో చర్చించారు. ఈ సందర్భంగా మెగా ఇండస్ట్రియల్ పార్కులో నిర్వహ ణలో ఉన్న ఎల్ఈడి మానిటర్ల ఉత్పత్తి కంపెనీ "టెక్నో డోమ్ ఇండియా ప్రయి వేటు లిమిటెడ్", రెడీమేడ్ సూట్స్ తయారు చేసే "టెక్సానా ఇండియా ప్రయి వేటు లిమిటెడ్" పరిశ్రమలను అక్కడి ఉత్పత్తులను జిల్లా కలెక్టర్ పరిశీలిం చారు. అక్కడ తయారవుతున్న ఎల్ఈడి మానిటర్లు, రెడీమేడ్ సూట్ ల నాణ్య తతో పాటు అక్కడ సిబ్బంది, సదుపాయాలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారికి పలు సలహాలు, సూచనలు ఇస్తూ.. ఇక్కడ ఉత్పత్తి, ఉపాధి అవకాశాలు, సదుపాయాలకు సంబంధించి ఎలాంటి అవసరాలు వున్నా తమకు తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ.. జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా మంచి సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఆ దిశగా కొప్పర్తి పారిశ్రామిక వాడను.. రాష్ట్రంలోనే మోడల్ ఇండస్ట్రియల్ పార్కుగా తీర్చిదిద్దేందుకు జిల్లా యంత్రాంగం కృషిచేస్తోందన్నారు. అందులో భాగంగానే.. కొప్పర్తి పారిశ్రామిక వాడలో జిల్లాకే తలమానికంగా "ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్ (ఈఎంసీ)" క్లస్టర్ లో పరిశ్రమలు రూపు దిద్దుకుంటున్నాయన్నారు. ఎన్నో ప్రతిష్ఠాత్మకమైన కంపెనీలు కొప్పర్తి పారిశ్రామిక వాడలో రూపుదిద్దుకుంటున్నాయని.. దీంతో జిల్లా యువతకు భారీగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు, కాంట్రాక్టర్లకు, పెట్టుబడిదారులకు మంచి అవకాశాలు పెరగనున్నాయని.. భవిష్యత్తులో జిల్లా పారిశ్రామికంగా మరింత అభివృద్ధిలోకి రానుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, ఏపి ఐఐసీ జోనల్ మేనేజర్ శ్రీనివాస మూర్తి, ఇండస్ట్రీస్ జీఎం చాంద్ బాషా, సికె దిన్నె తహసీల్దార్ నాగేశ్వరరావు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలు ముద్దు పి.ఓ.పి విగ్రహాలు వద్దు




**బద్వేల్ మేజర్ న్యూస్ :** బద్వేలు పట్టణం నెల్లూరు రోడ్డు నందు సిద్దేశ్వరీ కాంప్లెక్స్ వద్ద బద్వేలు పట్టణ అభివృద్ధి సొసైటీ ఆధ్వర్యంలో పర్యావరణాన్ని పరిరక్షణకై వినాయక చవితి ఉత్సవాలకు మట్టి వినాయక విగ్రహాలను మంగళవారంఉచితంగా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బద్వేలు మున్సిపల్ కమిషనర్ వాకమల్ల నర్సింహారెడ్డి మాట్లాడుతూ పట్టణం లోని ప్రజలందరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని ,బద్వేలు పట్టణ అభివృద్ధి సొసైటీ వారు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు వెంగల్ రెడ్డి,సొసైటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నానబాల వెంకటేశ్వర్లు, బద్వేలు గురుమూర్తి,గౌరవ సలహాదారు కత్తి బ్రహ్మయ్య, కోశాధికారి పి.శ్రీనివాసులు రెడ్డి,ఉపాధ్యక్షులు గనుమంత రాజేష్, రమణారెడ్డి,మారెళ్ల శ్రీనివాసులు,డాక్టర్ కృష్ణ,తోట రాము సభ్యులు బాలనరసింహులు, సాంబశివ, పత్తి నరసింహులు, కొండపల్లి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## వేముల మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ



**వేముల, మేజర్‌న్యూస్:** వేముల మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు ను వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ మంగళవారం తెలిపారు. వినాయక చవితి పండుగ సందర్భంగా పర్యావరణాన్ని కాపాడడానికి మట్టి గణపతి విగ్రహాలనే పూజించి పర్యావరణాన్ని కాపాడాలని ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ పిలుపును ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాలు వినియోగించడం మంచిదని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ఇతర రసాయనాలతో రూపొందించిన విగ్రహాలు నిమజ్జనం అనంతరం అవి నీటిలో కరగకపోగా రసాయణాల వల్ల చెరువు,నదిలో ఉండే జీవజాతిపై తీవ్ర ప్రభావం పడుతుందని, కావున ఇళ్లలో మండపాలలో పూజించే విగ్రహాలు కేవలం మట్టితోనే రూపొందించి పూజించుకోవడం పర్యావరణ హితమన్నారు. వినాయక చవితి పర్యావరణ రహితంగా జరగాలని ఆంక్షలు వ్యక్తం చేస్తూ ప్రతి ఇంటిలో విఘ్నాలు తొలగి శుభాలు కలగాలని ప్రజా ప్రతినిధులకు నాయకులకు అభిమానులకు శ్రేయోభిలాషులకు,అధికారులకు అనధికారులకు ముఖ్యంగా వేముల మండల ప్రజలకు ప్రతి ఒక్కరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## నకిలీ అకౌంట్‌లను నమ్మకండి

జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

**కడప ప్రతినిధి: మేజర్‌న్యూస్**

సామాజిక మాధ్యమాల్లో నకిలీ అకౌంట్ లను ప్రజలు నమ్మకూడదని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మంగళవారం ఒక ప్రకటన తెలిపారు.. ఎవరో తెలియని ఒకరు తన పేరుతో ఫేక్ అకౌంట్స్ క్రియేట్ చేసినట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. ఆ ఖాతాకు తనది కాదని స్పష్టం చేశారు. తన ఫోటోలు వాడి ఇతరులను మోసం చేసేందుకు ప్రయత్నించే వారి పై చర్యలు తీసుకుంటామని,ఈ విషయం లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుమానాస్పదంగా ఫేక్ ఐడీతో మెసేజ్ లు, రిక్వెస్ట్‌లు వస్తే ఆమోదించకూడదన్నారు. జిల్లా కలెక్టర్ పేరేదర్, తన పేరుతో ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాల్లో నకిలీ ఐడీలు సృష్టించి మెసేజ్‌లు చేస్తే స్పందించకూడదన్నారు. ఇలాంటి ఫేక్ హ్యాకర్లపై చర్యలకు కేసు నమోదు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

# గడువు పెంపు!

**బార్ లైసెన్స్ దరఖాస్తులకు ముగిసిన గడువు..**

**అయినా..ముందుకురాని వ్యాపారులు**

**29వరకు పొడిగింపు.. 30న లాటరీ**



**కడప బ్యూరో - మేజర్‌న్యూస్ :** నూతన మద్యం పాలసీపై బార్ వ్యాపారులు వెనకడుగు వేస్తున్నారు. దరఖాస్తు చేసేందుకు ఎవరు ముందుకు రావడం లేదు. వందల్లో కూడా దరఖాస్తులు అందలేదు. దీంతో ప్రభుత్వం పునరాలోచనలో పడింది. మంగళవారంతో సమయం ముగిసింది. అయినా స్పందన లేకపోవడంతో ప్రభుత్వం విధిలేని పరిస్థితుల్లో మరో రెండు రోజులు దరఖాస్తు చేసుకునేందుకు గడువు పొడిగించింది. ఈనెల 29లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. 30న బార్లకు లైసెన్సులను లాటరీ పద్దతిలో ఎంపిక చేస్తారు. కడప జిల్లాలో 29 బార్లకు దరఖాస్తులు ఆహ్వానించగా ఈనెల 26 నాటికి కేవలం మూడు దరఖాస్తులు అందినట్లు తెలుస్తోంది. దీనిపై కూడా అధికారులు స్పష్టతనివ్వలేదు. రాష్ట్రంలో బార్ పాలసీ నెలాఖరుతో ముగుస్తుంది. సెప్టెంబర్ 1 నుంచి కొత్త పాలసీ అమలు చేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా 840 బార్లకు నోటిఫికేషన్ జారీ అయింది. అందులో కడప జిల్లాకు సంబంధించి 29 బార్లకు దరఖాస్తులు ఆహ్వానించారు. వాటిలో కల్లుగీతలకు 2 కేటాయించారు. ఈనెల 26 మంగళవారంతో దరఖాస్తు గడువు ముగిసింది. 28న లాటరీ విధానంలో లైసెన్స్ లు ఖరారు చేయాల్సి ఉంది. అయితే కల్లుగీత కులాలకు ఈ నెల 29 చివరి తేది. 30న లాటరీ. కాగా వందల్లో దరఖాస్తులను ఆశించగా అవి పదుల సంఖ్యలో కూడా రాకపోవడంతో అధికారులు ఖంగుతిన్నారు. కేవలం మూడు దరఖాస్తులు మాత్రమే అందినట్లు తెలుస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా కూడా ఇదే పరిస్థితి. దీంతో ఎక్సైజ్ అధికారులు దరఖాస్తు చేసుకునేందుకు గడువు పెంచారు. ఈనెల 29వ వరకు బార్‌లకు దరఖాస్తు చేసుకోవచ్చు. 30న లాటరీ పద్దతిలో బార్ లైసెన్సు మంజూరు చేస్తారు. బార్ లైసెన్సులు పొందాలంటే దరఖాస్తు రూపంలో రూ.5లక్షలు నాన్ రిఫండబుల్ (వెనుకకు ఇవ్వని) కింద చెల్లించాల్సిందే. ఇంకోవైపు ఒక బారికి నాలుగు దరఖాస్తులు వస్తేనే తప్ప లాటరీ విధానం అమలులో ఉంటుందని షరతు విధించారు. గడువు రెండు రోజులు పెంచినా నిబంధనల్లో పెద్దగా మార్పు చేయలేదు. జిల్లా వ్యాప్తంగా భారీగా దరఖాస్తులను ఆశించిన అధికారులకు చుక్కెదురైంది. కనీసం ఒక్కో బార్‌కు ఒక్క దరఖాస్తు కూడా రాలేదు. ప్రస్తుతం పెంచిన రెండు రోజుల గడువులోనైనా వ్యాపారులు దరఖాస్తు చేసుకుంటారని ఎక్సైజ్ అధికారులు భావిస్తున్నారు. అధికారుల నిర్ణయం ఏమేరకు ఫలిస్తుందో వేచిచూడాల్సిందే.

## ఘన నివాళులర్పించిన ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణం బెస్తవీధికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమాని అఫీజా బేగం అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఆమె స్వగృహానికి వెళ్లి, పార్థివ దేహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఇషాక్, పార్టీ సీనియర్ నాయకులు మస్తాన్, జిల్లా నియోజకవర్గ అనుబంధ విభాగాల నాయకులు గాజులపల్లి రవిచంద్ర రెడ్డి, పాదిలి మస్తాన్, పార్టీ నాయకులు నారాయణరెడ్డి, సయ్యద్, హుస్సేన్ పీరా, భాష, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంట నమోదు తప్పనిసరి

## మండల వ్యవసాయ అధికారి వి.చెన్నా రెడ్డి




**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మండలంలోని ఈ కొత్తపల్లి గ్రామములో మండలవ్యవసాయ అధికారి వి.చెన్నారెడ్డి అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి వి.చెన్నారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయశాఖలో ముఖ్యమైన పంట నమోదు కార్యక్రమాన్ని రైతులందరు రైతు సేవ సిబ్బందిని సంప్రదించి తమవంతు బాధ్యతగా చేపించుకోవాలని తెలిపారు. ఖరీఫ్‌లో సాగు చేసిన ప్రతి పంట పంట నమోదు చేయాలని తెలిపారు.పంట నమోదు చేపించు కొన్న రైతులకు మాత్రమే వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే పథకాలు వర్తిస్తాయని తెలిపారు. రైతులు డ్రోన్ టెక్నాలజీ ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ ఎకరాలకు పురుగుమందులు పిచికారి చేసుకున్నట్లయితే ఖర్చులు ఆదా అవుతుంది అదేవిధంగా పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని తెలిపారు.క్రాప్ ఇన్సూరెన్సు గడువు ఈ నెల 30 వరకు పొడిగించారు కనుక రైతులందరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌కె ఇంచార్జి ఇంతియాజ్, వ్యవసాయ విస్తరణ అధికారి రమణా రెడ్డి పాల్గొన్నారు

# బసిరెడ్డిపల్లిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**చాపాడు, మేజర్‌న్యూస్ :** చాపాడు మండల పరిధిలోని వెంకన్నగారిపల్లి మరియు బసిరెడ్డిపల్లి గ్రామాలల్లో ఏవో దేవి పద్మలత ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రైతులు సమస్యలు తీర్చడానికే పొలం పిలుస్తుంది కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా వరి పొలాలు సస్యరక్షణపై రైతులకు అవగాహన కల్పించడం, రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులు వాడటం, లాభసాటి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించడం, తదితర అంశాలను వివరించడం జరుగుతుందన్నారు. ఈ క్రాప్ మరియు వరి ఎరువుల యాజమాన్యం గురించి వివరించడం జరిగింది. రైతులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమలో ఏవో తో పాటు గ్రామ వ్యవసాయ సహాయ కార్యదర్శి చిట్టీ, బాబు పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్:** యర్రగుంట్ల పురపాలక పరిధిలో మట్టి గణపతి ప్రతిమలను, మొక్కలను మల్లు ఫౌండేషన్, మన ఊరి కోసం టీం ఆధ్వర్యంలో సూమారు 101 మట్టి ప్రతిమ విగ్రహాలను మంగళవారం ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సున్నాపురాళ్ల పల్లి సొసైటి ఛైర్మెన్ మల్లు గోపాల్ రెడ్డి హాజరై గణపతి ప్రతిమలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి గణపతులను మాత్రమే ప్రతిష్టించి పూజలు చేసేలా ప్రతీ సంవత్సరం మట్టి విగ్రహాలను పంపిణీ చేయడం, ప్రజలకు అవగాహన కల్పించడం చాలా గొప్ప విషయమని, మల్లు ఫౌండేషన్, మన ఊరి కోసం టీం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

**ప్లాస్టర్ అఫ్ పారిస్ విగ్రహాలను ముప్పు..**

ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు వినియోగించకుండా సమాజంలో ప్రతీ ఒక్కరూ మట్టి ప్రతిమలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని సూచిం చారు. మన ఊరి కోసం టీం, మల్లు ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ రసా యనలతో చేసిన ప్రతిమలు వినియోగించడం ద్వారా గాలి, నీరు, నేల కలుషితం అవడంతో ప్రజల ఆరోగ్యాలకే ముప్పు అని, భావి తరాలకు కాలుష్యం లేని వాతావరణాన్ని సృష్టించవలసిన భాధ్యత ప్రస్తుత సమాజంపై ఉందని తెలి పారు. ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో గత ఐదు సంవత్సరాల నుండి ఉచిత మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ చేస్తున్నామని సంస్థ సభ్యులు తెలిపారు.

# ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో అప్రమత్తంగా ఉండాలి

## కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ సుధ

**కడప టౌన్, మేజర్ న్యూస్:** ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో అప్రమత్తంగా ఉండాలని ఏపీ కాలుష్య నియంత్రణ మండలి, కడప ప్రాంతీయ కార్యాలయం పర్యావరణ ఇంజనీర్ సుధ కురుబా తెలిపారు. హుల్లాడెక్ రీసైక్లింగ్, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలితో కలిసి నగరంలోని హోటల్ మానస ఇన్‌లో ఎలక్ట్రానిక్ వ్యర్థాల (ఈ-వేస్ట్) నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యర్థాల నిర్వహణతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమన్నారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సరిగ్గా పారవేసే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని కోరారు. ముందుగా ధృవీకరించిన రీసైక్లర్లను గుర్తించాలన్నారు. వారి ద్వారా వ్యర్థాలను సక్రమంగా చానలైజ్ చేయాలన్నారు. రీసైక్లర్లు, పరిశ్రమలు, గృహాలు కలిసి పని చేసినప్పుడే స్థిరమైన వ్యర్థ నిర్వహణ వ్యవస్థను నిర్మించగలమని తెలిపారు. హుల్లాదేక్ రీసైక్లింగ్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రేయ ఖండేలియా రావత్ మాట్లాడుతూ పర్యావ రణాన్ని పరిరక్షించేందుకు బాధ్యతాయుతమైన ఈ-వేస్ట్ నిర్వాహణ పద్ధతులను అవలంబించాలన్నారు. వాడిన ఎలక్ట్రానిక్ పరికరాలను సరిగా నిర్వహించకపో తే అవి పర్యావరణాన్ని ధ్వంసం చేయడమే కాకుండా, వాటిలో ఉండే విషప దార్థాలు తీవ్రమైన అనారోగ్య సమస్యలను కలిగిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఇంజనీర్ శ్రీనివాసన్ మూర్తి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ చాంద్ చంద్ బాషా ు పాల్గొన్నారు.

హుల్లాడెక్ రీసైక్లింగ్ గురించి...

హుల్లాడెక్ రీసైక్లింగ్ ప్రైవేట్ లిమిటెడ్ 2015 లో స్థాపించబడింది. దేశంలోని టాప్ ఫైవ్ పీఆర్‌ఓ లో ఇది ఒకటి. తూర్పు భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ-వేస్ట్ నిర్వహణ సంస్థ. హుల్లాడెక్ కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నుంచి ఈ-వేస్ట్ (మేనేజ్‌మెంట్) సవరణ నిబంధనలు 2018 కింద లైసెన్స్ పొందింది. హుల్లాడెక్ కోకా కోలా, పెప్సీకో, నెస్లే ఇండి యా వంటి ప్రముఖ కార్పొరేట్ సంస్థలతో పాటు కోల్‌కతా మున్సిపల్ కార్పొరే షన్, వెస్ట్ బెంగాల్ హౌసింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్లతో కూడా పని చేస్తోంది. హుల్లాడెక్ దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాలు, 24 నగరాల్లో బ్రాంచ్ కార్యాలయాలు, చానెల్ భాగస్వాములు, సేకరణ కేంద్రాల ద్వారా కార్య కలాపాలు నిర్వహిస్తోంది. సరైన క్రమబద్ధమైన ఈ-వేస్ట్ నిర్వహణ వ్యవస్థలను ఏర్పాటు చేసి ప్రపంచాన్ని మరింత పచ్చదనంగా మార్చాలనే ప్రతిజ్ఞ చేసింది. ఈ సంస్థ బ్యాటరీలు, ప్లాస్టిక్, కాగితం, వాడిన నూనెల సేకరణ, చానలైజేషన్ కార్యక్రమాలను కూడా చేపట్టింది. మరింత సమాచారానికి ఇన్చార్జి జగన్ సెల్ నెంబర్ 9963980259 ను సంప్రదించాలని వారు కోరారు.



# రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి గుంతలతో ప్రమాదం



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల- ముద్దనూరు మధ్య సున్నపురాళ్ల పల్లి గ్రామము దగ్గర ఉన్న రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి కింద వాహనాలు వెళ్లే రోడ్ మీద భారీ గుంత ఏర్పడింది . దాని వలన వాహనాల రాకపోకలకు త్రీవ ఇబ్బందులు ఎదురవుతున్నాయి .ఈ మార్గములో నిత్యము రాత్రీపగలూ వందలాది వాహనాలు తిరుగుతుంటాయి .అలాగే ఆర్టీపీపీ కి డ్యూటీ నిమిత్తం వందలాది మంది ఉద్యోగులు , కార్మికులు అలాగే విద్యార్థులు వెళ్లే మార్గం .రోజు బిజీ గా ఉండే అండర్ పాస్ బిడ్జి కింద పెద్ద గోయి పడిన రైల్వే వారు పట్టించుకోవడము లేదు . వర్షము పడినప్పుడు నీరు బిడ్జి కింద నిలుస్తుండడము వలన గుంత కనపడక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల భారిన పడుతున్నారు , చిన్న కార్ల త్రీవ్రముగా దెబ్బ తింటున్నాయి .గతములో పిర్యాదు చేశినా మట్టితో గుంత పూడ్చారు. వర్షముతో ఆ మట్టి కొట్టుకు పోయి మళ్ళీ దారుణంగా ఉందని శాశ్వత చర్యలు చేపట్టి గుంతను వెంటనే పూడ్చి ప్రమాదాలను నివారించాలని రైల్వే అధికారులను కోరారు.

## ప్రతిభా అవార్డుకు ఎంపికైన ట్రిపుల్ ఐటీ అధ్యాపకుడు



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ఒంగోలు ట్రిపుల్ ఐటీ అధ్యాపకుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రతిభా అవార్డుకు ఎంపికయ్యారు. గుంటూరు సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్, టీచర్స్ ఆర్గనైజేషన్, కెవిఆర్ అండ్ జయలక్ష్మి ఎడ్యుకేషన్ ట్రస్ట్ జాతీయ ప్రతిభా పురస్కారాలు ప్రకటించింది. ఒంగోలు ట్రిపుల్ ఐటీ కెమిస్ట్రీ విభాగధిపతి డా. విరూపాక్షి ప్రభాకర్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈనెల 31న గుంటూరులోని శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో అవార్డులు అందజేయనున్నారు. ఎంపికైన సందర్భంగా డైరెక్టర్, పరిపాలనాధికారి, అధ్యాపకులు, విద్యార్థులు అధ్యాపకుడికి అభినందనలు తెలియజేశారు.

## వినాయకుని మట్టి విగ్రహాలను పంపిణీ చేసిన బీజేవైఎం జిల్లా జనరల్ సెక్రెటరీ అశోక్ కుమార్ రెడ్డి..!



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని వినాయక చవితి పురస్కరించుకొని ముందస్తుగా బీజేవైఎం డిస్టిక్ జనరల్ సెక్రెటరీ అశోక్ కుమార్ రెడ్డి, బిజెపి డిస్టిక్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రవిచంద్ర రెడ్డి, బిజేపీ బద్వేల్ పట్టణ అధ్యక్షుడు దర్శి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణంలోని కూరగాయల మార్కెట్ ప్రాంతంలో పలువురికి పర్యావరణాన్ని హాని కలిగించకుండా ఉండేందుకు మట్టితో తయారుచేసిన వినాయకుని విగ్రహాలను వారి చేతులు మీదుగా పలువురికి ఉచిత విగ్రహ వితరణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమట్టి వినాయకులను వాడడం వల్ల పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుంది, ఎందుకంటే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పిఓపి) విగ్రహాలు, కృత్రిమ రంగులు వాడిన వినాయకుల వల్ల జలవనరులు కలుషితమవుతాయి. మట్టి వినాయకులు సహజంగా మట్టిలో కలిసిపోతాయి, జీవరాశులకు హాని కలిగించవు, అలాగే మట్టి విగ్రహాలను పూజించడం వల్ల పురాణాల ప్రకారం అనేక యాగాల ఫలితాలను పొందవచ్చని పండితులు చెబుతున్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కటారి కిరణ్ కుమారి, ప్రసాద్, కృష్ణారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి చంద్రారెడ్డి బిజెపి నాయకులు కార్యకర్తలు తదుపరులు పాల్గొన్నారు.

## వినాయకుని ప్రతిమతో శుభాకాంక్షలు తెలిపిన మహర్షి ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్లలోని శ్రీ మహర్షి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు వినాయకుని ఆకారంలో కూర్చొని ఘనంగా వినాయకచవతి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మట్టితో వినాయక ప్రతిమలు తయారు చేసి విద్యార్థులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు, కరస్పాండెంట్ భాస్కర్ మరియు మోహన్ కలిసి అందరూ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఆపదసమయంలో ఒక వరం లాంటిది..!

## టిడిపి ఇన్‌చార్జ్ రితీష్ రెడ్డి



**బద్వేల్, మేజర్‌న్యూస్:** సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఆపద సమయంలో ఒక వరం లాంటిదని టిడిపి ఇన్‌చార్జ్ సతీష్ రెడ్డి రెడ్డి తెలిపారు. బద్వేల్ నియోజకవర్గం పరిధిలో కే. రితీష్ రెడ్డి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పలువురికి మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పంపిణీ చేశారు. బద్వేల్ మున్సిపాలిటీకి చెందిన వడ్లపూడి దిలీప్ కి రూ.184716లు అట్లూరు మండలం కొండూరు బీసీ కాలనీ కి చెందిన టంగుటూరు వెంకటసుబ్బయ్యకు రూ.55302లు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా రితీష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బద్వేల్ నియోజకవర్గంలోని ఎంతోమందికి వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ చాలావరకు సద్వినియోగ పడిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కనుమల్లపూడి వరప్రసాద్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వడ్లపూడి నాగభూషణం అట్లూరు మండల పార్టీ అధ్యక్షులు మల్లికార్జున రెడ్డి టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ అవినాష్ రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలు



**ఖాజీపేట మేజర్‌న్యూస్:** ఖాజీపేట మండలం పుల్లూరు గ్రామంలో మంగళవారం నాడు వైకాపా రాష్ట్ర కార్యదర్శి నాయకులు రాచమల్లు రవిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలతో కలిసి కేక్ కటింగ్ చేసి అవినాష్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మూడు వందల మంది మహిళలకు చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైకాపా రాష్ట్ర కార్యదర్శి రాచమల్లు రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ అమిత ప్రజాదరణ కలిగిన నేత , మన పార్లమెంట్ సభ్యులు అవినాష్ రెడ్డి జన్మదినాన్ని మీ అశేష ఆదరాభిమానాల మధ్య జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందనీ తెలిపారు. కష్టమొస్తే చేయి అందించటానికి ముందుండే అవినాష్ రెడ్డి అన్న నిండునూరేళ్లూ సుఖసంతోషాలతో జీవించాలనీ ప్రజాభిమాన నేతగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం ఆ గ్రామ ప్రజలకి అల్పాహార విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమం లో పెద్ద సంఖ్యలో వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



# పోరుమామిళ్లలో రోడ్లు బాగుపడేది ఎప్పుడు?

## రకరకాల కొలతలతో డ్రైనేజీ పనులు – ఒక్కోచోట ఒకరకంగా! – హ్యూమన్ రైట్స్ సభ్యులు

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : కడప జిల్లా పోరుమామిళ్లలో రోడ్డు విస్తరణ పనులు అంతా గందరగోళంగా ఉన్నాయని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ చీఫ్ గంగన్న, సెక్రటరీ ఫణి రావు పేర్కొన్నారు. అనంతరం వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వము పోరుమామిళ్లలో రోడ్డు విస్తరణ కొరకు 90 అడుగుల కొలతలు ఇచ్చారని, దానిని ప్రజల విన్నపం మేరకు 80 అడుగులకు తగ్గించినట్టు తెలిపారు. కానీ ఈ కూటమి ప్రభుత్వంలో నిర్మించే రోడ్ల గురించి సరైన పద్ధతి లేకుండా ఒక్కొక్క చోట ఒక్కొక్క రకంగా కొలతలు తీస్తూ ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారని తెలిపారు. ఆర్ అండ్ బి ఏ ఈ , డిఈ ల సమక్షంలో కొలతలు వేయగా ఒక్కోచోట ఒక్కొక్క రకంగా కొలతలు ఉన్నట్లు నిర్ధారించారు. ప్రభుత్వము నిర్ణయించిన కొలతలు గురించి అధికారులను ప్రశ్నించగా సరైన సమాధానము చెప్పలేదు. ఈ విషయంలో మండల తహసిల్దారు ను వివరణ త్వరగా ప్రభుత్వ స్థలము ఎంత ఉంటే అంతవరకే కాలువ తీస్తున్నారని మిగతా ప్రవేటు ఆస్తులు జోలికి మేము వెళ్ళదలచుకోలేదు. ఒకవేళ ప్రైవేట్ ఆస్తులు కొలతలు వేస్తే వారికి నష్టపరిహారం ఇచ్చేందుకు ల్యాండ్ యాక్టివేషన్ డిపార్ట్మెంట్ ఇందులో కలగజేసుకోలేదు. అందువలన ప్రజల ఇబ్బందులు అర్థం చేసుకొని కలెక్టర్,



ఆర్ అండ్ బి ఎస్ సి లు వెంటనే పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేశారు. తాత్కాలికంగా పనులు ఆపివేసి, సరైన కొలతలతో వ్యాపారస్తులకు ప్రజలకు బాటసారులకు ఫుట్ పాత్ మరియు కాలువను నిర్మించాలని కోరారు.

# ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి పండుగను జరుపుకోవాలి

అట్లూరు మేజర్‌న్యూస్: అట్లూరు మండలంలోని ప్రజలు శాంతియుత, ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవాలని అట్లూరు మండల ఎస్సై రామకృష్ణ తెలిపారు వినాయకుని విగ్రహ ఏర్పాటుకు తప్పనిసరిగా నిర్వాహకులు అనుమతి తీసుకోవాలని సూచించారు మండపాల వద్ద నిమజ్జనం రోజున భక్తి పాటలు మాత్రమే పెట్టుకోవాలని డీజే లతో జాగ్రత్తలు వహించాలన్నారు డీజే లతో గుండె సంబంధమైన ఇబ్బందులు ఏర్పడతాయన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకొని తమకు సహకరించాలని కోరారు రెండు చిన్న సౌండ్ బాక్స్ లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు నిమజ్జనం సందర్భంగా అల్లరి మూకలు గొడవలు పడే అవకాశం ఉందని నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు ఇతర మతస్తులకు ఇబ్బంది కలిగించకుండా పండుగ ను జరుపుకోవాలని సూచించారు మండపాల దగ్గర మద్యం తాగినా, పేకాట ఆడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుని పోలీసులకు సహకరించాలని కోరారు



# మట్టి వినాయకుని విగ్రహాలు ప్రతిష్టధాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం..!

## బద్వేల్ బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో మట్టి వినాయకుని విగ్రహాలు ఉచితంగా పంపిణీ అభినందనీయం..

## బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి. బద్వేల్ అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ.





**బద్వేల్,మేజర్‌న్యూస్:** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో ఉత్సవ కమిటీ నిర్వాహకులుమట్టి వినాయకుని విగ్రహాలు ప్రతిష్టధాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో బద్వేల్ బలిజ సేవా సంఘం అధ్యక్షులు సింగంశెట్టి వెంకటసుబ్బయ్య, బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, బద్వేల్ అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కొరకుబద్వేల్ బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో మట్టి వినాయకుని విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేయడం చాలా సంతోషకరమని బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి. బద్వేల్ అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ బద్వేలు బలిజ సేవ సంఘం వారి సేవలు అభినందనీయమన్నారు. బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు బద్వేల్ బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. బద్వేల్ అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ, ఎస్సై జయరాం రెడ్డిలు, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి బలిజ సేవా సంఘం నాయకులు ఆధ్వర్యంలో పట్టణ ప్రజలకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఉచితంగా విగ్రహాలు పొందినవారు పర్యావరణ కోసం మట్టి విగ్రహాలను తయారు చేయించి పంపిణీ చేయడం చాలా అభినందనీయమని బలిజ సేవా సంఘం సభ్యులను పలువురు అభినందించారు ఈ కార్యక్రమంలో బలిజే సేవా సంఘం నాయకులు కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు తదితరులు ఉచితంగా మట్టి వినాయకుని ప్రతిమలను వారికి అందజేశారు.

# జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

**కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ సుపరిపాలనలో ప్రజలకు సంక్షేమ ఫలాలు సంతృప్తస్థాయిలో అందాలని, జిల్లా ప్రజలకు పరిపూర్ణమైన ఆయురారోగ్యాలు సిద్ధించాలని కోరుకుంటూ.. ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని.. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, ప్రజాప్రతినిధులు ఆకాంక్షించారు. ఈ నెల 27న వినాయక చవితి" పర్వదినాన్ని పురస్కరించుకుని... వారు మంగళవారం ఒక ప్రకటనలో.. జిల్లా ప్రజలకు తమ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగలు, వేడుకలు.. మన సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతిబింబాలు అని.. ఈ వినాయక చవితి పర్వదినం.. ప్రతి ఒక్కరికీ విఘ్నాలను తొలగించి సంతోషాన్ని, ఆనందాన్ని అందించాలని ఆయన ఆకాంక్షించారు.

**జిల్లా సుభిక్షంగా ఉండాలి...**

వినాయక చవితి సంధర్భంగా.. ఆ మహాగణపతి ఆశీస్సులతో.. ప్రతీ ఇల్లు సంక్షేమ, సౌభాగ్యాలతో శోభాయమానంగా వెలుగొందాలన్నారు. పల్లెసీమలు.. పశుసంపద, వ్యవసాయ, ఉద్యాన పంటలతో సుభిక్షంగా కలకళలాడాలని ఆకాంక్షిస్తూ..కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తో పాటు ఎస్.పి. అశోక్ కుమార్, జేసి అదితి సింగ్, డి ఆర్ వో విశ్వేశ్వర నాయుడు,ఎంపీలు, జిల్లాలోని ఎం.ఎల్.సీలు, ఎమ్మెల్యేలు ఆ ప్రకటనలో జిల్లా ప్రజలందరికీ "వినాయక చవితి" శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ గణపతి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, అందరి భాగస్వామ్యంతో అభివృద్ధిలో జిల్లాను ముందంజలో నిలపాలని ఈ సందర్భంగా వారు అభిలషించారు. జాగ్రత్తలు పాటిస్తూ.. ఆనందోత్సాహాలతో గణపతి ఉత్సవాలను నిర్వహించుకోవాలని వారు ఆ ప్రకటన లో కోరారు.

# తొలగించిన పెన్షన్లను పునరుద్ధరించండి

**వికలాంగులను వీధుల పాలు చేయొద్దు**

**షేక్ మహబూబ్ బాషా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు**



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కడప జిల్లా వ్యాప్తంగా వికలాంగుల పింఛన్లను తొలగించడం అన్యాయమని వైఎస్ఆర్ కడప జిల్లా పెండ్లిమర్రి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్, మహబూబ్ బాషా అన్నారు.గత 15 నుంచి 20 సంవత్సరాలుగా పెన్షన్ తీసుకుంటున్న దివ్యాంగులను కూటమి ప్రభుత్వం ఆ పెన్షన్లను జాబితా నుండి తొలగించడం సరైన నిర్ణయం కాదని పింఛన్ లబ్ధిదారులు కుటుంబానికి భారం కాకుండా ఆ పెన్షన్ పై బతుకు బండిని లాగుతున్నారని 100% వైకల్యం ఉన్నట్లు గుర్తించిన వారికి ఇప్పుడు 40% తగ్గిస్తూ.. ఆ జాబితా నుండి తొలగించడం అమానుషమని తొలగించిన పింఛ న్ ల లబ్ధిదారులను వారి వారి పింఛన్ల జాబితాలో పేర్ల నమోదు చేయాలని రాష్ట్ర కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సరితాల ఫక్రుద్దీన్ ఎన్నిక



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఈ సందర్భంగా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఈ బాధ్యతను అప్పగించినందుకు రాష్ట్ర కమిటీకి మరియు జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపి ఆయన గత 79 సంవత్సరాల స్వాతంత్ర్య భా రతదేశంలో మా హక్కులు రాజ్యాంగంకల్పించిన పోతున్నాం ఆంధ్రప్రదేశ్ లో దాదాపు 20 లక్షలు దూదేకుల సోదరులు ఉన్నారు కాని రాజకీయం గా ఒక ఎమ్మెల్యే కాని ఎంపీ కాని ఎమ్మెల్సీ కాని లేకపోవడం చాలా బాధాకరం అన్ని రాజకీయ పార్టీలు ఓటరు గా చూస్తున్నారు తప్ప లీడర్ గా చూడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు 2014లో చంద్రబాబు అనేక హామీలు ఇచ్చాడు 5 ఎమ్మెల్యే లు 2 ఎంపీ లు ఇస్తానని కనీసం అసెంబ్లీ గేటు కు కూడా తాకనివ్వలేదని తరువాత జగన్మోహన్ రెడ్డి అనేకమంది బీసీలకు అవకాశం ఇచ్చారు మాకు కూడా అవకాశం వచ్చే సమయానికి ప్రభుత్వం మారింది 2024లో రాయలసీమ నడిబోడ్డున కడపలో దూదేకుల కార్పొరేషన్ కు 100 కోట్లు ఇచ్చి రుణాలు అందిస్తాను మైనారిటీలు గా శాశ్వత జీవో ఇస్తానని హామీ ఇచ్చి మోసం చేశారని లోకేష్ యువగళం పాదయాత్ర లో అనంతపురం లో చట్టసభల్లో అవకాశం ఇస్తానని చెప్పి మాట తప్పారు చట్టసభల్లో మా వాణి వినిపించేవరకు ఈ పోరాటం ఆగదని అందులో భాగంగా కడప జిల్లా దూదేకుల పొలిటికల్ జేఏసీ కార్యవర్గం ఏర్పాటు చేశామని తెలిపారు

# నేత్రదానం గురించి అవగాహన

**కంటి వైద్య నిపుణులు చంద్రమౌళి**



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** నేత్ర దాన పక్ష ఉత్సవాల సందర్భంగా వైఎస్ఆర్ కడప జిల్లా అంధత్వ నివారణ సంఘం నేతృత్వంలో దువ్వూరు లో కంటి వైద్య అధికారి జి. చంద్రమౌళి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దువ్వూరు నందు విద్యార్థులకు అవగాహనా కల్పించారు. అనంతరం పంచాయతీ ఆఫీస్ వరకు పెద్ద యెత్తున ర్యాలీ గా వెళ్లి మూడు రోడ్ల సర్కిల్ వద్ద సమావేశం యేర్పాటు చేసి నేత్ర దానము గురించి అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ ప్రపంచం లో ప్రతి 5 సెకండ్లకు ఒకరికి అంధత్వము వస్తుంది. భారత దేశములో 2,70,000 మంది నేత్ర దానము అవసరం వున్నచో అయితే కేవలం 50,000 మంది మాత్రమే నేత్ర దానము చేస్తున్నారు., కావున ప్రతి ఒక్కరు తమ మరణ అనంతరం మట్టి లో గాలిలో కలిసి పోయే మన నల్లగుడ్డు పొరలు మాత్రమే దానము చేసినట్లు అయితే పూర్తి అంధత్వం తో బాధపడే అందుల ఇద్దరికి చూపు ను ఇచ్చిన వారము అవుతారు అని తెలిపారు. స్త్రీ పురుష, కుల, మత వయసు బేదం లేకుండా ఎవరు అయిన నేత్రం లను దానం చేయ వచ్చు అన్నారు, హెచ్ఐవి ఎయిడ్స్, కాన్సర్ తో బాధపడి చనిపోయిన వారి నేత్రం లు పనికి రావు అని తెలిపారు. ముందుగా మన ఆరోగ్య సిబ్బంది అందరు నేత్ర దానం చేసే దానికి ముందుకు వచ్చి మార్గ దర్శకు లు కావాలని కోరారు, తదుపరి ప్రతి సంవత్సరం ఆగస్టు 25 నుండి సెప్టెంబరు 8 వరకు జరిగే నేత్ర దాన పక్ష ఉత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమాలు విరివి గా చేపట్టి అంధత్వం ను తగ్గించాలని కోరారు, ఈ కార్యక్రమం లో ఆరోగ్య విస్తరణ అధికారి రాజగోపాల్ హైస్కూల్ హెడ్ మాస్టర్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ హారతి తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు

**– అధిక ధరలకు అమ్మిన వారిపై కఠిన చర్యలు**



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండలంలో ఎరువుల దుకాణాలపై వ్యవసాయ శాఖ మరియు విజిలెన్స్ శాఖల అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చేపట్టబడ్డాయి. ఈ తనిఖీల్లో కడప వ్యవసాయ సంచాలకులు బి. చంద్రనాయక్ , విజిలెన్స్ డి.సి.టి.ఓ. గీతావాణి , సహాయ వ్యవసాయ సంచాలకులు యస్.వి. సురేష్ కుమార్ రెడ్డి , వ్యవసాయ అధికారి బి. కృష్ణ సుమంత్ రెడ్డి , మండల వ్యవసాయ అధికారి కే. ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.అధికారులు మాట్లాడుతూ, ఎరువులను మించిన ధరలకు విక్రయించిన డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చింతకొమ్మదిన్నె మండలంలో ప్రస్తుతం 50 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలో ఉందని, రైతులకు ప్రభుత్వ నిర్ణయించిన ఎమ్.ఆర్.పి. ధరలకే అమ్మాలని డీలర్లకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు.ఇప్పటి వరకు యూరియా కొరత ఉండకపోయినా, రైతులు అవసరమైన మేరకే ఎరువులు వాడాలని సూచించారు. అధికంగా యూరియా వాడితే చీడపీడలు పెరిగి దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని తెలిపారు.అలాగే రైతులకు నానో యూరియా అందుబాటులో ఉందని గుర్తుచేశారు. దీనిని పురుగుమందులతో కలిపి పైపాటు పిచికారీ రూపంలో వినియోగించవచ్చని సూచించారు.అప్పరాజుపల్లి గ్రామంలో నిర్వహించిన "పొలం పిలుస్తుంది" కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు బి. చంద్రనాయక్ గారు పాల్గొని, రైతులతో ముఖాముఖి చర్చ జరిపారు. చామంతి, పసుపు, పత్తి వంటి పంటల సాగుపై సమీక్ష నిర్వహించి, వాటిలో వచ్చే చీడపీడల నివారణ, యాజమాన్య పద్ధతులపై రైతులకు వివరాలు అందించారు.

## శ్రీచైతన్యలో ముందస్తు చవితి వేడుకలు

**– పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలు వాడాలి**

**– కరస్పాండెంట్ బి. చక్రపాణిరెడ్డి**



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో ముందస్తు వినాయక చవితి వేడుకలను నిర్వహించినట్లు కరస్పాండెంట్ బి. చక్రపాణిరెడ్డి అన్నారు. మంగళవారం వినాయకుడి వేషధారణతో విద్యార్థులు స్వయంగా రూపొందించిన మట్టి వినాయక విగ్రహాలను ప్రదర్శనలు చేశారు. అలాగే విద్యార్థుల కూచిపూడి, శాస్త్రీయ నృత్యాలు, వినాయకుడి పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం కరెస్పాండెంట్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలను మాత్రమే వాడాలన్నారు. కృత్రిమ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు వాడకూడదన్నారు. ప్రకృతిని కాపాడితే భవిష్యత్ తరాలు సుఖంగా జీవించవచ్చన్నారు. మట్టి విగ్రహాలు రూపొందించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు చైతన్య రెడ్డి, చేతన్ రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దాం

**మట్టి విగ్రహాలు వాడుదాం – మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ**




**వేంపల్లె మేజర్‌న్యూస్ :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేద్దామని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర, సేవా సమితి అధ్యక్షుడు రాజు అన్నారు. మంగళవారం కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు ఉపయోగం వీటి వల్ల కలిగే నీటి, వాయు కాలుష్యం తద్వారా కలిగే దుష్ప్రభావం, నష్టాన్ని ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డా.ఓబుల్ రెడ్డి, డా.మల్లేశ్వరమ్మ, అధ్యాపకులు కిరణ్మయి, నాగలక్ష్మిదేవి, శ్రీకాంత్ రెడ్డి, షఫివుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# కలమల్ల ఆలయాల భూములను పరిశీలించిన కలెక్టర్

**ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్‌లు పరిశీలన**





**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్ల మండల పరిధిలోని కలమల్ల గ్రామంలో ఉన్న సిద్దేశ్వర స్వామి ఆలయం భూముల పై విచారణ పరిశీలన నిమిత్తం మంగళవారం జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ , జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న దేవాలయాలను పరిశీలించారు. మొదట పాత కలమల్ల లో ఉన్న ఆలయంను పరిశీలించారు. అక్కడ ఉన్న అతి పురాతనమైన శిలాశాసనాలను ఈ సందర్భంగా పరిశీలించి అక్కడ ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ ఇక్కడ ఉన్న సిద్దేశ్వర స్వామి ఆలయం ఎంతో పురాతనమైనదని దీనికి దేవుని మన్యం కింద సుమారు 60 ఎకరాల భూమి ఉందని జిల్లా కలెక్టర్ కు వారు తెలియజేశారు. అలాగే కొత్త కలమల్ల లో ఉన్న శివాలయంను కూడా జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ , జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయంలో సంబంధించిన కొందరు స్థానికులు ఈ ఆలయం కూడా అతి పురాతనమైనదని ఇక్కడ కోనేరు ఉందని ఈ ఆలయమునకు ఉన్న 60 ఎకరాల భూమి మాన్యం ఉందన్నారు. ఇరు వర్గాలకు సంబంధించిన వివరాలు సమాచారం, విన్న తర్వాత జిల్లా కలెక్టర్ చెరుకూరు శ్రీధర్ మాట్లాడుతూ రెండు ఆలయాల రికార్డులను రెవెన్యూ, ఎండోమెంట్ రికార్డులను పరిశీలించి ఒక ప్రత్యేక కమిటీ నివేదిక ద్వారా తదుపరి నిర్ణయం ఈ భూములపై తీసుకుంటామని కలెక్టర్ తెలియజేశారు.

# ప్రార్థించే పెదాలకంటే సేవ చేసే చేతులు మిన్న

## – మధర్ థెరిస్సా నిరూపించారు



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ప్రార్థించే పెదాలకంటే సేవ చేసే చేతులు మిన్న అని మధర్ థెరిస్సా నిరూపించారు ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు. మంగళవారం ఆమె 115వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. తులసిరెడ్డి మాట్లాడుతూ మానవసేవే మధవ సేవని, మానవత్వం పరిమళించిన మహామనీషి మధర్ థెరిస్సా అని కొనియాడారు. ఆమె జీవితం ఆదర్శం, అనుసరణీయం, స్ఫూర్తిదాయకం, మార్గదర్శకమన్నారు. కాంగ్రెస్ ఇంఛార్జి దృవకుమార్ రెడ్డి, నాయకులు రామకృష్ణ, రామాంజనేయరెడ్డి, వెంకటేష్, అమర్, ఉత్తన్న, నాగరాజు, రమణ పాల్గొన్నారు.

### సిఎంకు బహిరంగ లేఖ..

స్థానిక పంచాయతీ దుస్థితిపై సిఎం చంద్రబాబుకు తులసిరెడ్డి బహిరంగ లేఖ పంపారు. స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర, ఆరోగ్యాంధ్ర, ఆనంద ఆంధ్ర కోసం కృషి చేస్తున్నారని, కానీ క్షేత్రస్థాయిలో పూర్తి విరుద్ధంగా ఉందని లేఖలో పేర్కొన్నారు. దీనికి పులివెందుల నియోజకవర్గంలోని వేంపల్లె గ్రామ పంచాయతీ నిదర్శనమన్నారు. గత ఆరు నెల్లగా రెగ్యులర్ ఇఓ లేరని, గతంలో ఇక్కడ పనిచేసిన ఇఓలు అవినీతి ఆరోపణలపై సస్పెండ్ అయ్యారన్నారు. ఏవరు వచ్చిన నాలుగు రోజుల్లోనే సెలవు పెట్టి వెళ్లిపోతున్నారన్నారు. కొత్త ఇఓ రావాలంటే భయపడుతున్నారని, ఇఓ లేనందున పంచాయతీకి సంబంధించి ఆస్తి, నీటి పన్ను రాబట్టడం లేద న్నారు. దీనికి తోడుగా 15వ ఆర్థిక సంఘం నిధులు రాలేదన్నారు. దీంతో పారిశుధ్య, వాటర్ స్కీమ్ సిబ్బందికి గత ఆరు నెలలుగా జీతాలు ఇవ్వలేద న్నారు. ఎక్కడ చూసినా చెత్త, చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలతో మురుగు నీరు కాల్వల దుస్థితి నెలకొందన్నారు. మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తోందని, ప్రజ లు రోగాన బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత వాటి పై దృష్టి పెట్టి వెంటనే పరిష్కరించాలని లేఖలో తులసిరెడ్డి వ్యక్తపరిచారు.

# ఎరువుల దుకాణాల పరిశీలన

## డీలర్లు ఎమ్మార్పీ ధరకే అమ్మాలి

## పోలీస్. విజిలెన్స్. వ్యవసాయ అధికారులు



**వల్లూరు మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని వల్లూరులో కె హరి నారాయణ ఎరువుల దుకాణాన్ని పోలీస్ శాఖ సిఐ రోషన్, ఎస్సై పెద్ద ఓబన్న, విజిలెన్స్ సుధాకర్ మరియు వ్యవసాయ శాఖ ఏడి నరసింహారెడ్డి, ఏవో కిరణ్ కుమార్ రెడ్డిలు సంయుక్తంగా మంగళవారం తనిఖీ చేశారు, యూరియా నిల్వలపై సమగ్ర పరిశీలన చేపట్టారు, ఈ తనిఖీలో యూరియా నిల్వల స్థితి, విక్రయ విధానం, ధరల నిర్వహణ తదితర అంశాలపై విచారణ చేసారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి డీలర్ యూరియాను కచ్చితంగా ఎంఆర్పీ ధరలకే అమ్మాలన్నారు, ఎవరు ఈ నియమాన్ని ఉల్లంఘించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, అనంతరం ఎడి నరసింహారెడ్డి మాట్లాడుతూ మండలంలోని రైతు సేవా కేంద్రాలకు (ఆర్ఎస్కె) 60 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమైందని జిల్లా వ్యవసాయ శాఖాధికారికి ఇండెంట్ పంపమన్నారు, రాబోయే 3-4 రోజులలో ఆర్ఎస్కె ద్వారా యూరియా సరఫరా చేపడతామని తెలిపారు..

# పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలు మంచిది

## ప్రిన్సిపల్ నాగేంద్ర



**పులివెందుల మేజర్‌న్యూస్ :** స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం వినాయక చవితి సందర్భంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఎస్ నాగేంద్ర , స్నేహిత అమృత హస్తం అధ్యక్షులు మొమ్మెల రాజు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను ఉపయోగించటం వలన కలిగే నీటి, వాయు కాలుష్యాలు, తద్వారా కలిగే నష్టాలను వివరి ంచారు.దాదాపు 60 విగ్రహాలను సమీప ప్రజలకు, విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. ఎం ఓబుల్ రెడ్డి,డా. సి మల్లేశ్వరమ్మ, అధ్యాపకులు కిరణ్మయి ,నాగలక్ష్మి దేవి, శ్రీకాంత్ రెడ్డి షఫీద్దీన్, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉల్లాస్ - అక్షర ఆంధ్ర కార్యక్రమంపై పురపాలక స్థాయి సిబ్బందికి శిక్షణా కార్యక్రమం




**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని వయోజన విద్యా శాఖ - మెప్మా ఆధ్వర్యంలో విద్యా వాలంటీర్స్, రిసోర్స్ పర్సన్లు కమ్యూనిటి ఆర్గనైజర్లకు ఉల్లాస్ - అక్షర ఆంధ్ర పై బద్వేల్ పురపాలక కార్యాలయం సభాభవనం నందు మంగళవారం పురపాలక స్థాయి శిక్షణా కార్యక్రమము నిర్వహించినట్లు బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు. శిక్షణ కార్యక్రమం పై బద్వేల్ మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి గారు హాజరయి మాట్లాడుతూఅక్షర ఆంధ్ర- ఉల్లాస్’ అనే కార్యక్రమం ద్వారా వయోజనుల్లో అక్షర వెలుగులు నింపేందుకు కృషి చేస్తోంది.ముఖ్యంగా 15 సం.రా లు పై బడి 59 సం. రాల లోపు గల నిరక్షరాసులైన మహిళలను గుర్తించి ఒక్కొక్క విద్యా వాలంటీర్10 మందికి చొప్పున 100 గంటలు తరగతులు నిర్వహి స్తారన్నారు. బద్వేల్ పురపాలక సంఘం నందు 1365మంది నిర్లక్ష్య రాసులను గుర్తించడం జరిగిందన్నారు. బద్వేల్ పురపాలక సంఘం నందు ఇంకాఎవరైనా నిరక్ష్యరాశులు ఉంటే మెప్మా ఆఫీస్ నందు నమోదు చేసుకోవాలని తెలిపారు అంతేగాకుండా చదవడం, రాయడం మరియు సంఖ్యా నైపుణ్యాలతో సహా క్రియాత్మక అక్షరాస్యతను అందించడంపై దృష్టి పెడుతుందన్నారు. మున్సిపాలిటీ పరిధిలోవంద శాతం అక్షరాస్యత సాధించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిం చిందన్నారు. అందులో భాగంగాబద్వేల్ పురపాలక సంఘం నందు 100% అక్షరాస్యత సాధించే విధంగా కృషి చేస్తామని విద్యా వాలంటీర్లు న ప్రమాణం చేశారుఈ శిక్షణ కార్యక్రమానికి మండల విద్యాశాఖా ధికారిణి ప్రమీల గారు వయోజన విద్యాధికారులు సోమశేఖర్ రెడ్డి గారు, నరసారెడ్డి గారు, ఐసిడి యస్సూ పర్వైజర్ సుబ్బలక్షుమ్మ గారు మరియు మెప్మా సిబ్బంది హాజరయ్యారు.

# జిల్లా ప్రధాన కార్యదర్శిగా చింతకుంట బాబు ఎన్నిక



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ నూర్ భాషా ముస్లిం దూదేకుల పొలిటికల్ జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చింతకుంట బాబునురాష్ట్ర కమిటీ ద్వారా ఎంపికయ్యారు సందర్భంగా నూర్ భాషాదూదేకుల జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన చింతకుంట బాబు మాట్లాడుతూ నాపైపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకేసుల బాదుల్లా, రాష్ట్ర ఉపాధ్య క్షులు పగిడల పెద్దన్నలకు కృతజ్ఞతలు తెలిపారు. దూదేకుల సమాజం రాజకీ యంగా మరింత బలపడేలా, ప్రతినిధ్యాన్ని సాధించుకునేలా అహర్నిశలు కృషి చేస్తాను. ఆయన అన్నారు. అలాగే దూదేకుల సమాజానికి రాజకీయ అవకాశాలు సాధించే దిశగా అహర్నిశలు కృషి చేస్తాను అని చింతకుంట బాబు తెలిపారు.

# పారిశుధ్య సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి

## వైకాపా రాష్ట్ర నేత ఆర్.వేణుగోపాల్ – సమ్మె విరమించిన పారిశుధ్య సిబ్బంది



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** రెగ్యులర్ ఇఓ లేని కారణంగా స్థానిక పంచాయతీకి సంబంధిత సమస్యలు తలెత్తాయని, మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పారిశుధ్య కార్మిక సిబ్బందికి వైఎస్ఆర్సీపి రాష్ట్రనేత రాచినేని వేణు గోపాల్ హామీ ఇచ్చారు. గత నాల్గు నెలల నుంచి తమకు జీతాలు ఇవ్వలేదని, కుటుంబ జీవనం ఇబ్బందిగా తయారైందని పారిశుధ్య కార్మికులు సమ్మె చేస్తు న్నారు. దీంతో ఆర్. వేణుగోపాల్ స్పందించి జిల్లా పంచాయతీ అధి కారిణికీ ఫోన్ ద్వారా మాట్లాడారు. వెంటనే వీరి సమస్య పరిష్కారానికి చర్యలు తీసు కోవాలని కోరారు. అనంతరం వేంపల్లె స్వర్ణ పంచాయతీ పర్య వేక్షణ అధి కారి నాగభూషణం రెడ్డితో కలిసి పారిశుధ్య కార్మిక సిబ్బందికి హామీ ఇచ్చారు కొత్త ఇఓ వస్తారని, పది రోజుల్లో సమస్య పరిష్కారానికి కృషి చేస్తా మన్నారు. దీంతో పారిశుధ్య కార్మికులు సమ్మెను విరమించి విధుల్లోకి చేరారు.

# వికలాంగుల కార్యాలయంలో ఘనంగా విశ్వమాత మదర్ థెరిస్సా 115వ జయంత్యోత్సవ వేడుకలు

## జేఎన్టీయూ హెల్పింగ్ హ్యాండ్స్ సేవాసంస్థ విద్యార్థులు దివ్యాంగులకు గృహోపకరణాల వితరణ



**పులివెందుల మేజర్‌న్యూస్ :** విశ్వమాత మదర్ థెరిస్సా 115వ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని ముద్దనూరురోడ్డులో గల వికలాంగుల కమ్యూనిటీ భవనంలో హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఒకకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జేఎన్ టి యు కళాశాల ప్రిన్సిపల్ విష్ణువర్ధన్, కళాశాల ఆంగ్ల విభాగాధిపతి, హెల్పింగ్ హ్యాండ్స్ కోఆర్డినేటర్ డాక్టర్ సాంబయ్య, ప్రముఖ సంఘ సేవకులు నక్కలపల్లి కొండారెడ్డి తదితరులు మదర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళు లర్పించారు. అనంతరం హెల్పింగ్ హ్యాండ్స్ విద్యార్థి సేవావిభాగం సమ కూర్చిన గృహోపకరణాలు (ఫ్యామిలీ క్యారియర్లు) 30 మంది దివ్యాంగులకు పంపిణీ చేశారు.ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ, 1910 ఆగస్టు26న యుగోస్లేవియా దేశంలో జన్మించి, భారతదేశంలోని కలకత్తా మురికివాడల్లో దయనీయంగా జీవిస్తున్న, నిరుపేదల, అభాగ్యుల జీవితాలలో వెలుగులు చూపిన మదర్ ఎన్నోవ్యయప్రయాసలకోర్చి, స్థాపించిన మిషనరీస్ ఆఫ్ చారిటీస్, నిర్మల్ హృదయ్ లాంటి సంస్థలు నేటికీ, ప్రపంచవ్యాప్తంగా 123 దేశాలలో అభాగ్యులకు సేవాకార్యక్రమాలు చేపడుతున్నాయని, ఆమెకు 1979లో నోబెల్ శాంతి బహుమతి, 1980లో భారతదేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న మరియు ప్రపంచంలో పవిత్రమైనదిగా భావించే వాటికన్ సిటీ పోప్ అందించే సెయింట్ హుడ్ హోదా లభించడం భారతీయులందరూ గర్వపడే అంశమని ప్రశంసించారు. అనంతరం దివ్యాంగులకు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విష్ణువర్ధన్, కళాశాల ఆంగ్లవిభాగాధిపతి డాక్టర్ సాంబయ్య, వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథ రెడ్డి, జే ఎన్ టి యు హెల్పింగ్ హాండ్స్ సేవా విభాగం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకున్ని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలోని స్థానిక సెయింట్ ఆంటోనీస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో వినాయక చవితి పండుగ సందర్భంగా విద్యార్థులకు మట్టితో కూడిన విగ్రహాలను తయారుచేసి వాతావరణ కాలుష్యాన్ని నివారించాలని, పాఠశాల కరస్పాండెంట్ చిత్త, రాజశేఖర్ రెడ్డి తెలిపారు. మంగళవారం వినాయక చవితి పండుగ సందర్భంగా వారు పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మీ గ్రామాలలో వినాయకుని విగ్రహాల వద్ద జాగ్రత్తగా ఉండాలని, నిమజ్జనం రోజున చెరువులలోను, కాలువలను, నొక్కిసలాడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ చిత్తా ప్రభావతి మాట్లాడుతూ పాఠశాలలో అన్ని పండుగలను ఘనంగా జరుపుకుంటామన్నారు. ముఖ్యంగా ఆయా పండుగల సందర్భంగా విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు విద్యార్థులను విగ్నేశ్వరుని ఆకారంలో సమకూర్చి అద్భుతమైన రీతిలో విద్యార్థులు చేసిన విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అలాగే విఘ్నేశ్వరుని విగ్రహాలను ఆకులతోనూ ,మట్టితోనూ పూలతోను ఇలా వివిధ రకాలైన ఆకృతలతో తయారు చేశామని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాసన పోటిలకు ట్రిపుల్ ఐటీ విద్యార్థులు

### – రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచాలి



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** రాష్ట్రస్థాయి యోగాసన పోటిలకు ఇడుపుల పాయలోని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ఎంపికయ్యారు. జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో ట్రిపుల్ ఐటీ విద్యార్థులు అత్యధిక ప్రతిభ సాధించారు. 6 బంగారు, 5 వెండి, 5 రాగి, 4 మెరిట్ స్థానాలతో పతకాలు కైవసం చేసుకున్నారు. సెప్టెంబర్ నెల 6,7 తేదిల్లో తూర్పు గోదావరి జిల్లా, ద్వారక తిరుమలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. వీరి ఎంపిక పట్ల ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా హర్షం వ్యక్తం చేసి, రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబర్చి విజయాలను సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. అలాగే ఆర్కేవ్యాలీ విద్యార్థుల ప్రదర్శన జిల్లాకే గర్వ కారణమని, మరిన్ని విజయాలు సాధిస్తారనే విశ్వాసం ఉందని జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షుడు అనిల్, కార్యదర్శి తేజేంద్ర లు అన్నారు.

## మట్టి గణపతి విగ్రహాలను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడదాం

### ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** వినాయక చవితి పండుగ సందర్భంగా పర్యావరణాన్ని కాపాడడానికి మట్టి విగ్రహాలనే పూజించి పర్యావరణాన్ని కాపాడదామని ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వినాయక చవితి పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాలు వినియోగించడం మంచిదని చెప్పారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ఇతర రసాయనాలతో రూపొందించిన విగ్రహాలు నిమజ్జనం అనంతరం అవి నీటిలో కరగకపోగా రసాయణాల వల్ల చెరువు,నదిలో ఉండే జీవజాతిపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. కావున ఇళ్లలో మండపాలలో పూజించే విగ్రహాలు కేవలం మట్టితోనే రూపొందించి పూజించుకోవడం పర్యావరణ హితమన్నారు. అలాగే గణపతి నవరాత్రులు నిర్వహించే మండప సమీపాలలో ఎక్కడైనా ప్లాస్టిక్ వినియోగం ఉండరాదన్నారు. ప్రసాదాలు పానీయాలు ప్లాస్టిక్ కారకాలతో కాకుండా ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించుకోవాలని చెప్పారు. అదేవిధంగా ప్రసాద వితరణ కార్యక్రమాల వల్ల పరిసరాల పరిశుభ్రతకు విఘాతం కలిగించరాదన్నారు. క్రమ పద్ధతిలో ప్రసాద వితరణలు జరిపి వ్యర్థాలను ప్రత్యేక డస్ట్ బిన్లో వేసుకోవాలన్నారు అందరి సహకారంతో వినాయక చవితి పర్యావరణ రహితంగా జరగాలని ఆంక్షలు వ్యక్తం చేశారు.

## పర్యావరణహిత గ్రీన్ ప్లాస్టిక్ రహిత గణేశ్ ఉత్సవ కమిటీకి మార్గదర్శకాలు

### బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి




**బద్వేల్ మేజర్‌న్యూస్ :** పర్యావరణహిత గ్రీన్ ప్లాస్టిక్ రహిత గణేశ్ ఉత్సవ కమిటీకి మార్గదర్శకాలు తెలియజేసినబద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి ఉత్సవాల సందర్భంగామండపాలలో ప్లాస్టిక్ ఫ్లెక్సీలు వాడకండి క్లాత్ బ్యానర్లు వాడాలని విగ్రహం ఎంపికమట్టి (కలిమన్ను/శుద్ధ మట్టి) విగ్రహాలనే ఉపయోగించాలి. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పిఓపి), ప్లాస్టిక్, కెమికల్స్ ఉన్న విగ్రహాలను వాడకూడదు. సహజ వర్ణాలు హల్దీ కుంకుమ చందనముతో దేవుడి ప్రతిమకు తో అలంకరించాలి. అలంకరణబనానా ఆకులు, మామిడి ఆకులు, పూలు, కొబ్బరి ఆకు వంటి సహజ పదార్థాలతో అలంకరణ చేయాలి. థర్మాకోల్, ప్లాస్టిక్ గార్లాండ్స్, గ్లిట్టర్, ప్లాస్టిక్ ఫ్లవర్స్వాడకూడదు. పునర్వినియోగమయ్యే వస్త్రాల అలంకరణ (కాటన్, జ్యూట్, హ్యాండ్లోమ్) ఉపయోగించాలి. పూజా సామగ్రి అదేవిధంగాప్లాస్టిక్ గ్లాసులు, ప్లేట్లు, కవర్లు వాడకూడదుఅని బాగ్‌ల కోసం జ్యూట్/క్లోత్ బ్యాగులు వాడాలిప్లాస్టిక్ తీగలతో చేసిన పూలహారాలు వాడకండి. ప్లాస్టిక్ అలంకరణ వస్తువులు వాడకండి. పూజా కార్యక్రమాలకు స్టీల్ లేదా లోహపు (మెటల్) పాత్రలు మాత్రమే వాడండి. అన్నదానం కోసం ప్లాస్టిక్ ప్లేట్లు వాడకండి ఆకులు పాత్రలు లేదా పేపర్ పాత్రలు వాడండి. ప్రతి మండపంలో "ప్లాస్టిక్ రహిత మండపం" బోర్డులు పెట్టండి. నీరు ప్రసాదంత్రాగు నీరు రీఫిల్ స్టేషన్లలో అందించాలి. ప్లాస్టిక్ బాటిల్ వాటర్ ఇవ్వకూడదు. ప్రసాదం పంపిణీ కోసం పేపర్, ఆకులు మాత్రమే వాడాలి. కాంతి కాలుష్యం తగ్గించాలి సంప్ర దాయ వాద్యాలు (డప్పు, తాళం, శంఖం) వాడాలి. ఎల్ ఇ డి లైట్లు వాడవచ్చు కానీ విద్యుత్ వృథా కాకుండా చూడాలి. మండపం వద్ద "ప్లాస్టిక్ రహిత ఉత్సవం గ్రీన్ గణేశ్" బోర్డులు పెట్టాలి. పిల్లలు, యువతలో పర్యావరణహిత ఉత్సవం పై అవగాహన కలిగించాలి. "గణపతి బప్పా మోరియా ప్లాస్టిక్ రహిత ఉత్సవం జయహో!"దయచేసి అందరూ కూడా పైన తెలిపిన సూచనలు పాటించవలనదిగా విజ్ఞప్తి చేయడమైనది. బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి.

## ట్రిపుల్ ఐటీ ఆర్థిక అధికారిగా డా. రమేష్

### – కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్‌గా డా. అరుణ్



డా. జీ. రమేష్ (ఆర్థిక అధికారి)



డా. వై అరుణ్ కుమార్ రెడ్డి (కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్)

**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ఆర్జీయూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డా. జీ రమేశ్, క్యాంపస్ కొత్త ఆర్థిక అధికారిగా నియమితులయ్యారు. గతంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, అకాడమిక్ డీన్, స్టోరేజ్ అండ్ పర్చేస్ కోఆర్డినేటర్, ఎంఎంఇ హెచ్ఓడిగా పనిచేశారు. అలాగే నూతన కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ గా డా. వై అరుణ్ కుమార్ రెడ్డి నియామకం అయ్యారు. గతంలో ఇసిఇ విభాగం హెచ్ఓడి, అసోసియేట్ డీన్ గా విధులు నిర్వహించారు. నియామకం పట్ల డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, పరిపాలనాధికారి రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్ హర్షం వ్యక్తం చేసి, వీరిని అభినందించారు.

## తిప్పలూరు, సున్నపురాళ్లపల్లె సొసైటీ ప్రెసిడెంట్లు ప్రమాణ స్వీకారం

### హాజరైన ప్రభుత్వ విప్పు జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ భూపేష్ రెడ్డి



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్ల మండలం పరిధిలోని సున్నపురాళ్లపల్లె , తిప్పలూరు సొసైటీ ప్రెసిడెంట్ ప్రమాణ స్వీకారం మహోత్సవం మంగళవారం కడప రోడ్డులోని మార్కెట్ యార్డు ఆవరణంలో జరిగింది. తిప్పలూరు సొసైటీ ప్రెసిడెంట్ గా మోపురి బంగారుమునిరెడ్డి ప్రమాణ స్వీకారం చేయగా, సున్నపురాళ్లపల్లె సొసైటీ ప్రెసిడెంట్ గా మల్లు గోపాల్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి అభివృద్ధి పనులపై మాట్లాడారు. జమ్మలమడుగు, ఎర్రగుంట్ల మున్సిపాలిటీల అభివృద్ధి కోసం సుమారు రూ. 30 కోట్లు నిధుల మంజూరుకై ప్రతిపాదనలు పంపినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్ల మున్సిపల్ కమిషనర్ శేషఫణి , మండల కూటమి ఇన్చార్జ్ మధుసూదన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగరాజు లతోపాటు రెండు సొసైటీల సీఈఓలు అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పులివెందుల మున్సిపాలిటీని చిన్నచూపు చూస్తున్న కూటమి ప్రభుత్వం

### మున్సిపాలిటీలో పనులు చేయాలంటే నిధులు లేవు
### పట్టణంలో వీధి దీపాల కొరత, నీటి సమస్య
### మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీలో పనులు చేయాలంటే మున్సిపాలిటీలో నిధులు లేవు, పులివెందుల మున్సిపాలిటీ చిన్న చూపు చూస్తున్న కూటమి ప్రభుత్వమని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశాన్ని మున్సిపల్ కమిషనర్ రాముడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు వార్డులోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. కౌన్సిలర్లు పట్టణంలో వీధిలైట్ల కొరత ఉందని, నాలుగు రోజులకు ఐదు రోజులకు ఒకసారి నీళ్లు వస్తున్నాయని, డ్రైనేజీ సమస్య ఎక్కువగా ఉందని వారి దృష్టికి తీసుకువచ్చారు. మరి కొంతమంది కౌన్సిలర్లు రోడ్లకు ఇరువైపులా కంపచెట్లు ఏపుగా పెరిగి పాదాచార్యులకు, తెల్లవారుజామున వాకింగ్ చేసే వారికి ఇబ్బంది కలిగిస్తున్నాయని వాటిని వెంటనే తొలగించాలని కోరారు. ఇందుకు మున్సిపల్ చైర్మన్ స్పందిస్తూ పట్టణంలోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కొంతమందిఅధికారులు కౌన్సిలర్లు ఫోన్లు చేస్తే వారి ఫోన్ లోనే ఎత్తకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రజా ప్రతినిధుల ఫోన్లే ఎత్తకుంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటి అన్నారు. కౌన్సిలర్లకు అధికారులు సహకరించి ప్రజా సమస్యలను పరిష్కరింప చేయాలన్నారు. ఊరిలో ఆవులు, కుక్కలు ఎక్కువగా ఉన్నాయని ఆవులను గోశాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ కు తెలిపారు. అలాగే కుక్కలకు ఆపరేషన్ చేసేందుకు డాక్టర్లతో మాట్లాడడం జరిగిందని ఒక్కొక్క కుక్కకు ఆపరేషన్ చేసేందుకు దాదాపు 1600 రూపాయల పైన ఖర్చవుతుందని ఆయన తెలిపారు. ఎంపీ నిధుల కింద 15 లక్షల రూపాయలు మంజూరు అయినదని ఈ నిధులను పట్టణంలోని సమస్యల పరిష్కారానికి ఉపయోగించాలని ఆయన తెలిపారు. పట్టణంలో ఖాళీ స్థలాలలో కంపచెట్లు ఏపుగా పెరిగి అందులో విషపురుగులు చేరుకుంటున్నాయని ప్రజలు వాపోతున్నారని వెంటనే ఖాళీ స్థలాలలో కంపచెట్లు ఉన్న వారికి నోటీసులు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూఅధికారులు, సచివాలయ ఉద్యోగులు, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం

### వచ్చేనెల 2 న కడప కు మంత్రి లోకేష్ రాక - వైసిపి నాయకుల ఫేక్ ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టాలి

### ఈసారి ఎన్నికల్లో ఒక్క సీటు కూడా వైసిపికి దక్కదు - టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి

**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ద్వారకా నగర్ లోని ఆయన నివాసంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ ఒక్కొక్కటిగా కూటమి ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకున్నా ఇచ్చిన హామీకి కట్టుబడి నెరవేరుస్తూ మాట నిలబెట్టుకుంటుందని చెప్పారు. ప్రతి ఏడు జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్న వైసీపీ 5 ఏళ్ల పాలనలో ఒక్క జాబ్ క్యాలెండర్ విడుదల చేసిందా, ఒక్క ఉద్యోగం ఇచ్చిందా అని ఆయన ప్రశ్నించారు. మెగా డీఎస్సీ నిర్వహించి 16 వేల 340 ఉపాధ్యాయ ఉద్యోగాల నియామక పత్రాలు మా ప్రభుత్వం ఇవ్వనుందని చెప్పారు. పెన్షన్ పెంపు ఎన్నికల ముందు చెప్పి అధికారంలోకి రాగానే చెప్పిన నెల, రెండు నెలలు పెన్షన్ కలిపి ఇవ్వడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. అమ్మ ఒడి ఒక్కరికే వర్తింప చేస్తే, తల్లికి వందనం పేరుతో కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటున్న అందరికీ నగదు తల్లుల ఖాతాల్లో జమ చేశామని, అన్నదాత సుఖీభవ తో రైతుల ఖాతాల్లో జమ చేశామని, ఉచిత గ్యాస్ సిలిండర్లు అందుతున్నాయని, ఆగస్టు 15న మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఇది కూటమి ప్రభుత్వ పాలనా తీరు అన్నారు. దివ్యాంగుల పెన్షన్లు తొలగిస్తున్నామని వైసీపీ నాయకుల గగ్గోలు హాస్యాస్పదంగా ఉందన్నారు. అధికారం ఉందని ఇష్టమొచ్చినట్టు వారి వాళ్లకు వికలాంగుల పేరు పెట్టి, డబ్బులు తీసుకొని పెన్షన్లు ఇచ్చారని మండిపడ్డారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ఫలాలు ఈ ప్రభుత్వం అందిస్తుందన్నారు. పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులపై వైసీపీకి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని, ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు అని, కనీసం ఒక్క కాలువ పనులు చేశారా అని ఆయన నిలదీశారు. వర్షాలతో రిజర్వాయర్లలో నీరు వచ్చేది కూడా వారికి ఇష్టం లేదని, అమరావతి మునిగి పోతుం దని, ప్రకాశం బ్యారేజ్ గేట్లు కొట్టుకు పోతున్నాయని, సీమలో నీళ్లు లేవని ఫేక్ ప్రచారాలు, సోషల్ మీడియాలో ప్రసారాలు చేస్తున్నారని, వారి అసత్య ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టాలన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం విడిచి వెళ్లిన పరిశ్రమలు తిరిగి రావడంతో పాటు పెట్టుబడులు పెట్టే అందుకు పెట్టుబడిదారులు ఆసక్తి చూపుతున్నారని అన్నారు. వీటిపై కూడా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, అభివృద్ధి, సంక్షేమంపై తప్పుడు ప్రచారాలు చేస్తే, వచ్చే ఎన్నికల్లో 11 సీట్లు కాదు కదా ఒక్క సీటు కూడా వచ్చే పరిస్థితి ఉండదని ఆయన తేల్చి చెప్పారు. వచ్చేనెల 2న లోకేష్ కడపకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సెప్టెంబర్ 2 తేదీన కడపకు విచ్చేసి, కొప్పర్తి పారిశ్రామిక వాడలో పరిశ్రమల స్థాపనకు శంకుస్థాపనలు చేస్తారని చెప్పారు.



## రాయలసీమ జోన్ పరిధిలో సిఐలు బదిలీలు

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** రాయలసీమ జోన్ పరిధిలో పలువురు సిఐ లకు స్థానాచలనం కల్పిస్తూ కర్నూల్ రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు, జోన్ పరిధిలో 11 మంది సిఐ లను బదిలీ చేశారు, కడప జిల్లా పరిధిలో పొద్దుటూరు వన్ టౌన్ సిఐ రామకృష్ణారెడ్డి ని కడప రిమ్స్ కు, కడప రిమ్స్ సి ఐ గా ఉన్న సీతారాంరెడ్డి ని పులివెందుల అర్బన్ కు అన్నమయ్య జిల్లా ఎస్ బి లో ఉన్న తిమ్మారెడ్డిని పొద్దుటూరు వన్ టౌన్ సిఐ గా, పులివెందల సిఐ చాంద్ భాషను నంద్యాల సైబర్ క్రైమ్ కు, అక్కడ సిఐ గా ఉన్న వంశీధర్ ను కాజీపేట సిఐగా, ఇక్కడ పనిచేస్తున్న మోహన్ విఆర్ కు, చింతకొమ్మదిన్నె సిఐ నాగభూషణం ను ప్రొద్దుటూరు రూరల్ సీఐగా ఇక్కడ పనిచేస్తున్న బాల మద్దిలేటి చింతకొమ్మదిన్నె సీఐగా, రమేష్ కుమార్ ఆదోని ట్రాఫిక్ నుండి కర్నూల్ క్రైమ్ కు ఇక్కడ పనిచేస్తున్న ఇబ్రహీంను కర్నూల్ డిటిసి కి బదిలీ చేస్తూ మంగళవారం ఈ మేరకు డిఐజి ఉత్తరవులు జారీ చేశారు, వీరంతా వెంటనే ఆయా పోలీస్ స్టేషన్లో బాధ్యతలు చేపట్టాలని ఆదేశించారు,

## వినాయక ప్రతిమల ఏర్పాట్లకు పోలీసుల అనుమతి అవసరం లేదు

### టిడిపి కడప జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి

**కడప రూరల్ మేజర్‌న్యూస్:** వినాయక చవితి పండుగ ను ప్రజలు సంతోషంగా, ఆనందంగా జరుపుకోవాలని ప్రతిమల ఏర్పాటుకు పోలీసుల అనుమతులు అవసరం లేదని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ద్వారకా నగర్ లోని ఆయన నివాసంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీసులు ప్రతిమల ఏర్పాట్లలో ఆటంకాలు కలిగించి, భక్తుల మనోభావాలు దెబ్బతీయ వద్దని పోలీసులకు సూచించారు. ఈ విషయంపై జిల్లా ఎస్పీని స్వయంగా కలుస్తానని ఆయన చెప్పారు. ప్రభుత్వం వినాయక మండపాలకు ఎన్ని రోజులు స్వామివారిని ఉంచి పూజిస్తారో అన్ని రోజులు విద్యుత్తును వినియోగించుకోవచ్చని గణేష్ భక్తులకు ఆయన సూచించారు. పండుగను ఘనంగా జరుపుకోవాలని, ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## పోలీసుల అదుపులో గొలుసు దొంగలు



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరంలో చిన్న చౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన పలు చోరీలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సాధిం చారు, ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ప్రత్యేక దృష్టి సాధించి నిఘా ఉంచారు, దొంగతనాలు చేస్తున్న నిందితులను పట్టుకోవడానికి చిన్న చౌక్ పోలీస్ స్టేషన్ సిఐ ఓబులేసు ఎస్సై రాజరాజేశ్వర్ రెడ్డి, రవికుమార్ వారి సిబ్బందితో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఉంచారు, నిఘా లో భాగంగా పోలీసులు మంగళవారం చిన్నచోక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తాడిపత్రి తిరుపతి బైపాస్ రోడ్డు నానాపల్లి క్రాస్ వద్ద పోలీసులు నిందితులను పట్టుకొని అరెస్ట్ చేశారు, వారి వద్ద నుండి 43 గ్రాముల బంగారు ఆభరణాలు, 340 గ్రాముల వెండి వస్తువులు, 30 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు, నిందితులు గతంలో సిద్ధవటం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక దొంగతనం కేసులో ముద్దాయిలుగా ఉన్నారు అన్నారు, దొంగలను పోలీసులు లోతుగా విచారించగా ఎన్జీవో కాలనీలో ఒక ఇంటిలో ఇద్దరు కలిసి దొంగతనానికి పాల్పడ్డట్టు అలాగే రవీంద్ర నగర్ లో రెండు ఇండ్లలో దొంగతనాలు చేసినట్లు అంగీకరించారు, ఈ మేరకు మంగళవారం చిన్నచోక్ సిఐ ఓబులేసు ఎస్సై రాజరాజేశ్వర్ రెడ్డి ఒక పత్రికా ప్రకటన విడుదల చేసి సమాచారం ఇచ్చారు, కడప రవీంద్ర నగర్ కు చెందిన సయ్యద్ ఇర్ఫాన్, బాచారావు వీధి చెందిన షేక్ ఇబ్రహీం ఖలీల్ ఉల్లా వీరిద్దరూ జల్సాలకు అలవాటు పడ్డారు దీంతో డబ్బుల కోసం తాళాలేసిన ఇండ్లను టార్గెట్ చేసుకొని చోరీ చేసి దోచుకెళ్లేవారని తెలిపారు, దొంగలను పట్టుకోవడంలో చాకచక్యం ప్రదర్శించి వారి వద్ద నుండి సొమ్మును రికవరీ చేసిన సిఐ, ఎస్సై, కానిస్టేబుళ్లను ఎస్ ఎస్ పి అభినందించారు.

## బ్రహ్మసాగర్ నీటిలో పడి మహిళ మృతి




**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని నరసన్నపల్లె గ్రామానికి చెందిన మడక లక్ష్మీదేవి (35) బ్రహ్మసాగర్ జలాశయంలో పడి మృతి చెందినట్లు మృతురాలి బంధువులు పేర్కొన్నారు. వివరాలు ఇలా ఈ మధ్య తన కూతురు అకస్మాత్తుగా మృతి చెందడంతో మానసికంగా బాధపడుతున్నట్లు సమాచారం. అప్పటి నుండి మూడీగా ఉంటూ సోమవారం ఉదయం ఇంటి నుంచి వెళ్లడం బ్రహ్మసాగర్ నీటిలో పడి మృతి చెందినట్లు తెలియడంతో స్థానిక పోలీసులకు సమాచారం అందగా ఎస్సై శివప్రసాద్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిసరాలను పరిశీలించి మృత దేహాన్ని వెలికితీసి కేసు నమోదు చేసి, పోస్టుమార్టం నిమిత్తం బద్వేలు ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు వారి తెలిపారు.

## పొట్లదుర్తి గ్రామ పెద్దమ్మ తల్లి దేవస్థానం ఆలయ భూముల పరిశీలన

### జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అధికారుల బృందం పరిశీలన





**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్ల మండల పరిధిలోని పోట్లదుర్తి గ్రామంలో ఉన్న శ్రీ పెద్దమ్మతల్లి దేవస్థానం సంబంధించి ఆలయ భూములను జిల్లా కలెక్టర్ చెరుకూరు శ్రీధర్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లు మంగళవారం పరిశీలించారు. ఇటీవల గత కొన్ని నెలల కిందట పెద్దమ్మ తల్లి ఆలయ భూములు ఆక్రములకు గురైనట్లు వచ్చిన వివాదాలపై పలుమార్లు దేవదాయ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు ఈ భూములను పరిశీలించారు. అయితే ఈ వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ చెరుకూరు శ్రీధర్ , జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఇద్దరు సంయుక్తంగా ఆలయ భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయానికి భూమి భూమి ఎంత విస్తీర్ణంలో ఉంది, రికార్డుల ప్రకారం ఎంత భూమి ఉంది, అనే దానిపై ఎండోమెంట్, రెవెన్యూ శాఖల అధికారుల రికార్డులను, మ్యాపులను పరిశీలించారు . అంతేగాక కలెక్టర్ స్వయంగా ఈ భూముల హద్దులను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి కోసం దేవాలయం ప్రాముఖ్యత ఉందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అభివృద్ధి కోసం సంయుక్తంగా కృషి చేయాల్సిందని అన్నారు. ఇంకా ఆలయ భూములకు సంబంధించి ఆక్రమణలు జరిగినవా లేవా అనే దానిపై విచారణ చేస్తామన్నారు. ఆలయ అభివృద్ధి కోసం అవసరమైతే తన వంతు ప్రత్యేక నిధులను కూడా మంజూరు చేయిస్తామని ఆయన సందర్భంగా తెలియజేశారు. అందకన్నా ముందు ఆలయంలో శ్రీ పెద్దమ్మతల్లి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎండోమెంట్ శాఖ డైరెక్టర్ మల్లికార్జున, జమ్మలమడుగు ఆర్డిఓ సాయిశ్రీ , ఎర్రగుంట్ల తాహసిల్దార్ శోభన్ బాబు, జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వరరావు, ఎర్రగుంట్ల సీఐ విశ్వనాథరెడ్డి, ముద్దనూరు సిఐ దస్తగిరి, ఎస్సై నాగమరళి లతోపాటు టిడిపి రాష్ట్ర నాయకులు సురేష్ నాయుడు గ్రామస్తులు పాల్గొన్నారు.

## డబ్బులు విషయంలో గొడవపడి మోటార్ సైకిల్ తగిలించడంతో చెన్నయ్య మృతి

### మృతుని తండ్రి సత్యరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు

### - ఎస్సై వినోద్ కుమార్



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండల పరిధిలోని మదిరేపల్లి గ్రామానికి చెందిన పాలగిరి చెన్నయ్య, అమ్మిరెడ్డి సంజీవరెడ్డి మధ్య 24వ తేదీన డబ్బులు బాకీ విషయంపై ఘర్షణ పడ్డారు, చెన్నయ్యను సంజీవరెడ్డి మోటార్ సైకిల్ తో గుద్దించాడని అందువలన తన కుమారుని తలకు తీవ్ర గాయాలైనట్లు సత్య రాజు తెలిపారు. వెంటనే కడప రిమ్స్ కు హాస్పిటల్ కు తరలించగా అక్కడి నుంచి కర్నూలులోని మేడికోవర్ హాస్పిటల్ కు,తరువాత రుయా హాస్పిటల్ తిరుపతికి రిఫర్ చేయబడ్డారని సత్యరాజు తెలిపారు. 25వ తేదీ రాత్రి 10 గంటల తర్వాత మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి తండ్రి సత్యరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్ ఐ వినోద్ కుమార్ తెలిపారు. ఈ మేరకు కేసును దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## విఘ్నాలు తొలగాలి.. శుభాలు కలగాలి..

### వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ అవినాష్ రెడ్డి



పులివెందుల మేజర్‌న్యూస్ : విఘ్నాలు తొలగించి శుభాలు, విజయాలను అందించే వినాయక చవితి పండగను భక్తి శ్రద్ధలతో పాటించి జరుపు కోవాలని జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి ముందుగా ప్రతి కుటుంబానికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఇంట ఎలాంటి అవరోధాలు లేకుండా సంపూర్ణ విజయాలు అందాలని, ఈ వినాయక చవితి పండుగ రోజు ఆ గణనాధుని ఆశీస్సులతో ప్రజలందరూ ఆరోగ్యాలతో జీవించాలని, మట్టి గణపతి విగ్రహాలనే వినియోగించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు.ప్రజలందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలుతో విరజిల్లాలని ఆకాంక్షిస్తూ ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రజలుకు జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## డి ఎస్ సి ఉర్దూ బయాలజీ పోస్టు భర్తీలో క్యాస్ట్ వెరిఫికేషన్ చేయాలి

### ఆర్ ఎస్ ఎఫ్ డిమాండ్



కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ : కడప జిల్లాలో డి ఎస్ సి ఉర్దూ ఎస్ ఏ పోస్ట్ భర్తీ నేపథ్యంలో అభ్యర్థుల క్యాస్ట్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసి పోస్టింగ్ ఇవ్వాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ అభ్యర్థులు వ్యక్తిగత లాగిన్ ఐడీల ద్వారా ఈ రోజు మధ్యాహ్నం నుంచి కాల్ లెటర్లు డౌన్లోడ్ చేసుకోవచ్చని తమకు కేటాయించిన రోజు అభ్యర్థులు తప్పనిసరిగా సర్టిఫికెట్ వెరిఫికేషన్కు హాజరు కావాలని సూచించారని తెలిపారు అయితే కడప జిల్లాలో ఉర్దూ ఎస్ ఏ బయాలజీ పోస్ట్ కు దరఖాస్తు చేసిన ఒక అభ్యర్థి బిసి ఈ కేటగిరికి చెందినప్పటికీ తప్పుడు ధృవీకరణ పత్రంతో ఓసి ఈ డబ్ల్యూ ఎస్ కేటగిరిలో లబ్ది పొందాలని ప్రయత్నం చేయడం అధికారులు కూడా సరైన పరిశీలన చేయకుండా ఆ అభ్యర్థిని ఈ డబ్ల్యు ఎస్తరగతి క్రింద జాబితాలో పేర్కొన్నట్లు తెలియ వచ్చిందనీ అదెలా సాధ్యమో తెలియడంలేదని, ఈ విషయం తెలియడంతో ఇతర అభ్యర్థులు ఆందోళన చెందుతున్నట్లు మా దృష్టికి వచ్చిందనీ వెంటనే కడప జిల్లా డీఈవో గారు, కలెక్టర్ గారు స్పందించి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ చేసి తగు ఓ సి అభ్యర్థి కి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన జడ్పిటిసి మా రెడ్డి లత రెడ్డి



పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందుల నియోజకవర్గం మండల పరిధిలోని ప్రతి కుటుంబానికి ముందస్తుగా వినాయక చవితి శుభాకాంక్షలు పులివెందుల జడ్పిటిసి మారెడ్డి లతా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వినాయక చవితి నాడు ఆ విఘ్నేశ్వరుడి శుభ దృష్టి మన రాష్ట్రంపై ఉండాలి. క్షేమ, స్థైర్య, ఆయురారోగ్యాలు, సకల సంపదలు సిద్ధించాలి. విఘ్నాలన్నీ తొలగి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ పులివెందుల మండల పరిధిలోని ప్రజలందరికీ వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, చంద్రబాబు నాయుడు సుపరిపాలనను ఆ గణనాథుడు ఆశీర్వదించి రాష్ట్ర ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందించే విధంగా భగవంతుడు ఆశీర్వదించాలని, రానున్న 2029 లో భగవంతుని ఆశీస్సులు రాష్ట్ర ప్రజలకు అందిస్తున్నటువంటి సంక్షేమాలే మళ్లీ ముఖ్యమంత్రి చేస్తాయని, రాష్ట్రవ్యాప్తంగా చంద్రబాబు నాయుడు కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు.

## అన్ని దానాల్లో విద్యా ముఖ్యమైంది

### - వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ సుబ్బారెడ్డి




వేంపల్లె మేజర్‌న్యూస్ : విద్యాదానం అన్ని దానాల్లో చాలా ముఖ్యమైందని వయోజన విద్య జిల్లా డిప్యూటీ డైరెక్టర్ సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఎంపిడిఓ సభాభవనంలో ఉల్లాస్ కార్యక్రమ శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువరాని వారికి ఈ కార్యక్రమం ద్వారా నేర్పించడం మంచి విశేషమన్నారు. అలాగే ఎంపిడిఓ కుళాయమ్మ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 3077 మంది మహిళలు, 420 మంది పురుషులకు చదువును నేర్పేటందుకు ప్రభుత్వం గుర్తించిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంఇఓ వెంకట్రామిరెడ్డి, వయోజన విద్య సూపర్వైజర్ ఈశ్వరయ్య, ఏపిఎం వెంకటేశ్వర రావు, ఏపిఓ పార్వతి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## విఘ్నాలు తొలగించే దేవుడు గణనాథుడు

### వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి



పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందుల నియోజకవర్గం ప్రజలకు అభిమానులకు శ్రేయో భిలాషులకు నాయకులకు కార్యకర్తలకు అధికారులకు అనధి కారులకు ముందస్తుగా వినాయక చవితి శుభాకాంక్షలు ఎమ్మెల్సీ రాం గోపాల్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఘ్నాలు తొలగించే వినాయకుడు విజయాలు చేకూర్చే గణనాథుడు లోకకళ్యాణం కోరుకొనే అందరికి ఆ గజాననుడు సకల విఘ్నాలను హరించి విజయపథంలో నడిపించాలని నిండు మనసుతో ప్రార్థిస్తూ, ప్రజలందరూ ఆరోగ్యాలుతో జీవించాలని, మట్టి గణపతి విగ్రహాలనే వినియోగించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలుతో విరజిల్లాలని ఆకాంక్షిస్తూ ఈ సందర్భంగా ప్రజలుకు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్ర ప్రజలందరికి వినాయక చవితి శుభాకాంక్షలు

### విఘ్నాలుతొలగాలి.శుభాలు కలగాలి. - అఖిల భారత రెడ్డి సంఘము రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురుకూటి రామభూపాల్ రెడ్డి - రాష్ట్ర అధ్యక్షులు పొన్నపురెడ్డి శకుంతలరెడ్డి



దువ్వూరు, మేజర్‌న్యూస్ : విఘ్నాలు తొలగించి శుభాలు, విజయాలను అందించే వినాయక చవితి పండగను భక్తి శ్రద్ధలతో పాటించి జరుపు కోవాలని అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురుకూటి రామభూపాల్ రెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పొన్నపురెడ్డి శకుంతలరెడ్డిలు రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.ముందుగా రాష్ట్రములోని ప్రతి కుటుంబానికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఇంట ఎలాంటి అవరోధాలు లేకుండా సంపూర్ణ విజయాలు అందాలని, ఈ వినాయక చవితి పండుగ రోజు ఆ గణనాధుని ఆశీస్సులతో ప్రజలందరూ ఆరోగ్యాలుతో జీవించాలని, మట్టి గణపతి విగ్రహాలనే వినియోగించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని వారు కోరారు.ప్రజలందరూ సుఖసంతోషాలతో,అష్టైశ్వర్యాలుతో విరజిల్లాలని ఆకాంక్షిస్తూ ఈసందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలుకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో రైతులందరూ సుఖసంతోషాలతో పాడిపంటలతో వర్ధిల్లాలని రెడ్డి సంఘం నాయకులు తెలిపారు.

## మదర్ తెరిసా 115 వ జయంతి వేడుకలు

### నిస్వార్థ దీనజన సేవకురాలు మదర్ థెరిస్సా మనందరి స్ఫూర్తిప్రదాత - దళిత ఫెడరేషన్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్



పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలోని సెంటెన్స్ స్కూల్లో కె.పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మదర్ తెరిసా 115వ జయంతి వేడుకలను దళిత ఫెడరేషన్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అర్బన్ సీఐ చాంద్ బాషా, ప్రిన్సిపల్ జోష్న లు హాజరై మదర్ తెరిసా, అంబేద్కర్ ల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోలా ప్రసాద్ మాట్లాడుతూ 1910 ఆగస్టు 26న యుగో స్లేమియాదేశంలో మదర్ తెరిసా జన్మించింది అన్నారు. భారతదేశంలోని కలకత్తా మురికివాడల్లో దయనీయంగా జీవిస్తున్న నిరుపేదలను అభాగ్యుల జీవితాలలో వెలుగు చూపిన ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని స్థాపించిన మిషనరీ ఆఫ్ చారిటీస్ నిర్మల్ ఉదయ్ లాంటి సంస్థలు నేటికీ ప్రపంచవ్యాప్తంగా 123 దేశాలలో అభాగ్యులకు సేవా కార్యక్రమాలు చేపడుతున్న అన్నారు. మదర్ తెరిసా విశ్వమాతగా అనాథలు, అభాగ్యులు,ఎయిడ్స్, క్షయ, కుష్టు వ్యాధిగ్రస్తులు, దివ్యాంగుల సంక్షేమానికి తనజీవితాన్ని అంకితం చేసిన మదర్ థెరిస్సా సేవలు అనన్య సామాన్య మైనవని, ఆమెచూపిన కరుణ, సహనం, ప్రేమ, త్యాగనిరతి నేటివిద్యార్థి లోకానికి ఆదర్శమని ఆయన అన్నారు.మదర్ తెరిసాచూపిన బాటలో పయనించి, నేటియువత సేవాతత్పరతనుఅలవర్చుకోవాలని ఆయన అన్నారు. అనంతరం సీఐ చాంద్ బాషా, వైస్ ప్రిన్సిపాల్ జోష్న లు మాట్లాడుతూ 1979లో నోబెల్ శాంతి బహుమతి, 1980లో భారతదేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న , ప్రపంచంలో పవిత్రమైనదిగా భావించే వాటికన్ సిటీ పోప్ అందించే సెయింట్ హుడ్ హోదా లభించడం భారతీయులందరూ గర్వపడే అంశమని ప్రశంసించారు. ఆమె సేవలు ఎన్నటికీ మరువలేని అన్నారు. అంతకు ముందుగా సీఐ చాంద్ భాషా, వైస్ ప్రిన్సిపల్ జోష్న, సిస్టర్ లతా లను ఆయన దృశ్యాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కడపలో ఎస్.కె.ఆర్ ఎస్.కె.ఆర్ ఉమెన్స్ కాలేజీలో ఘనంగా "మీట్ అండ్ గ్రీట్"




కడప, ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ : కడప నగరంలోని ఎస్.కె.ఆర్ ఎస్.కె.ఆర్ ఉమెన్స్ కాలేజీలో ఇంగ్లీష్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం "మీట్ అండ్ గ్రీట్" కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రముఖ వ్యాపారవేత్త, "భవానీ జూట్ బ్యాగ్ ఇండస్ట్రీ" స్థాపకురాలు అన్నం లక్ష్మీ భవాని గారు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు స్ఫూర్తిదాయక సందేశం అందించారు. తన ప్రసంగంలో ఆమె గారు మాట్లాడుతూ"విజయం సాధించాలంటే పట్టుదల, కృషి, ఆత్మవిశ్వాసం అవసరం. అవకాశాలను అందిపుచ్చుకొని, సృజనాత్మకతను పెంపొందించుకుంటే ప్రతి విద్యార్థి సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందగలరు" అని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. సలీం గారు మాట్లాడుతూ విద్య కేవలం పాఠ్యపుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, వ్యక్తిత్వ వికాసం, సామాజిక బాధ్యతల రూపకల్పనలోనూ కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులు సమాజానికి ఆదర్శప్రాయులుగా నిలవాలని ఆకాం క్షించారు .కార్యక్రమంలో ఇంగ్లీష్ శాఖ అధ్యక్షులు శ్రీమతి పి. సుజాత గారు, ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ శ్రీమతి కృష్ణవేణి గారు, శ్రీమతి జీ.పి. ఆశాలత గారు, అజ్మతుల్లా గారు, పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు డాక్టర్ పి.వి.సుబ్బారెడ్డి గారు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి అధ్యాపకులు, విద్యార్థులు కలిసి కృషి చేశారు.

# వెనుకబడిన రాయలసీమలో వలస బాటలునివారణకు ఉద్యమించాలి

**కడప ప్రభుత్వరంగ ఉక్కు ఏర్పాటే వలసలు ఆపాలంటే ఏకైక మార్గం. - సోలార్,సిమెంటు, సెంచరీ ప్లైవుడ్ పరిశ్రమలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించుకుంటే పరిశ్రమలు ముట్టడిస్తాం. - డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న.**

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** వెనుకబడిన రాయలసీమలో వలస బాటలునివారణకు ఒకటే మార్గం ఏమంటేకడపలో ప్రభుత్వరంగ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కోసం రాష్ట్ర వ్యాప్తంగా డివైఎఫ్ఐ పోరాటాలు ఉధృతం చేస్తామని, వెనుకబడిన రాయలసీమ లాంటి ప్రాంతంలో వలసలు నివారణకు కడప ఉక్కు పరిశ్రమ ఏకైక మార్గం అని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న తెలిపారు.మంగళవారం నాడు డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశం బద్వేలు లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ ఇప్పటికే వెనుకబడిన రాయలసీమలో కరువు వలసలతో ఉపాధి పరిశ్రమలు లేక యువత వలసలు పోతున్నారని అన్నారు. వలసలు, ఆత్మహత్యల నివారణకు కడప ఉక్కు లాంటి భారీ పరిశ్రమ అవసరం అన్నారు.కేంద్రం ఎందుకు కడప ఉక్కు పై నోరు మెదపడం లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం పై ఒత్తిడి తేవాలని అన్నారు.జరిగిన పార్లమెంటు సమావేశాలలో కడప ఉక్కు పైన ఎంపీ లు మాట్లాడకపోవడం దారుణం అన్నారు.కడప ఉక్కు పై రాష్ట్ర స్థాయి ఉద్యమాలు చేపడతామని అన్నారు.అలాగే జిల్లా లో సిమెంటు,సోలార్ పరిశ్రమలు ఎక్కువగా ఉన్నాయని కానీ స్థానిక యువతకు అందులో ఉద్యోగాలు లేవన్నారు.ఇక్కడి భూమి తీసుకొని,ఇక్కడి వనరులు వాడుకొని ఇక్కడ లాభాలు సంపాదించి స్థానిక యువతకు ఉద్యోగాలు ఇవ్వడంలో ఎందుకు నిర్లక్ష్యం అన్నారు.స్థానిక పరిశ్రమలో యువతకు ఉద్యోగాలు ఇవ్వకుంటే పరిశ్రమలు ముట్టడిస్తామని అన్నారు. డి వై ఎఫ్ ఐ




జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముడియం చిన్ని వీరనాల శివకుమార్ లు మాట్లాడుతూ నిర్వాసిత యువతకు ఉద్యోగాలు ఇవ్వడంలో పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.తెలుగుగంగ, సోమేశుల,గండికోట నిర్వాసిత ప్రజల వద్ద భూములు కోల్పోతే యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని అన్నారు.యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని,జిల్లా ప్రజాప్రతినిధులను డిమాండ్ చేస్తున్నామని అన్నారు.కడప ఉక్కు కోసం భవిష్యత్ లో జరిగే పోరాటాలలో భాగస్వామ్యం కావాలని పిలుపునిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రెబ్బ నర్సింహులు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె ఆదిల్ జిల్లా కమిటీ సభ్యులు విజయ్ విశ్వనాథ్ సురేంద్ర మస్తాన్ షరీఫ్ ఫాతిమా యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతి పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడదాం

**పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర రెడ్డి**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** వినాయక చవితి పండుగ సందర్భంగా పర్యావరణాన్ని కాపాడడానికి మట్టి గణపతి విగ్రహాలనే పూజించి పర్యావరణాన్ని కాపాడదామని పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వినాయక చవితి పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాలు వినియోగించడం మంచిదని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ఇతర రసాయనాలతో రూపొందించిన విగ్రహాలు నిమజ్జనం అనంతరం అవి నీటిలో కరగకపోగా రసాయణాల వల్ల చెరువు,నదిలో ఉండే జీవజాతిపై తీవ్ర ప్రభావం పడుతుందని, కావున ఇళ్లలో మండపాలలో పూజించే విగ్రహాలు కేవలం మట్టితోనే రూపొందించి పూజించుకోవడం పర్యావరణ హితమన్నారు.అలాగే గణపతి నవరాత్రులు నిర్వహించే మండప సమీపాలలో ఎక్కడైనా ప్లాస్టిక్ వినియోగం ఉండరాదన్నారు. ప్రసాదాలు పానీయాలు ప్లాస్టిక్ కారకాలతో కాకుండా ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించుకోవాలని చెప్పారు. అదేవిధంగా ప్రసాద వితరణ కార్యక్రమాల వల్ల పరిసరాల పరిశుభ్రతకు విఘాతం కలిగించరాదన్నారు.క్రమ పద్ధతిలో ప్రసాద వితరణలు జరిపి వ్యర్థాలను ప్రత్యేక డస్ట్ బిన్లో వేసుకోవాలన్నారు. అందరి సహకారంతో వినాయక చవితి పర్యావరణ రహితంగా జరగాలని ఆంక్షలు వ్యక్తం చేస్తూ ప్రతి ఇంటిలో విఘ్నాలు తొలగి శుభాలు కలగాలని ప్రజా ప్రతినిధులకు నాయకులకు అభిమానులకు శ్రేయోభిలాషులకు ప్రతి ఒక్కరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

# డొక్క సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం తనిఖీ

**మెనూ ప్రకారమే విద్యార్థులకు పౌష్టికాహారాలు అందించాలి**

**కాశి నాయన మండలం విద్యాశాఖ అధికారి నిర్మల**



**బద్వేల్ (కాశినాయన )మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గ పరిధిలోని కాశినాయన మండలం గొంటు వారిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి నిర్మల మంగళవారం అకస్మాత్తుగా తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలనే ఉద్దేశంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ద్వారా విద్యార్థులకు రుచికరమైన భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులనుఅడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పాఠశాలలోని వంటగదిని చుట్టూ పరిసర ప్రాంతాలను పరిశీలించి పరిశుభ్రతల నడుమ విద్యార్థులకు రుచికరమైన ఆహారము అందజేయాలని భామ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం విద్యార్థుల తోపాటు ఆమె భోజనం చేసి ఆహారములోని లోటుపాట్లను గమనించారు. విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం పాటించాలని లేకుంటే వెంటనే వంట ఏజెన్సీ వాళ్లను తొలగిస్తామని డొక్కా సీతమ్మ మధ్యాహ్న పథకం లో ఎటువంటి లోపం ఉన్న రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ ఆదేశాల మేరకు మండలంలో ప్రతి ఒక్క పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం పథకం భోజనం మెనూ ప్రకారం పాటించాలని లేదంటే వెంటనే చర్యలు తీసుకుం టామని ఆమె తెలిపారు గొంటువారిపల్లి స్కూల్లో అన్ని వసతులతో భోజన సదుపాయాలు మరియు మోడల్ కిచెన్ ఏర్పాటు చేసామని ఆమె తెలిపారు తర్వాత స్కూల్ ప్రాంగణంలో మొక్కలు నాటి ప్రతి ఒక్కరు మొక్కలు పెంచుకోవాలని పిల్లలకు పచ్చదనం గురించి వివరించారు అంతేకాకుండా ఈ సందర్శన సమయంలో పాఠశాల రికార్డులను తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సురేష్ బాబు,మొఘల్ షఫీవుల్లా, కిరణ్ కుమార్, తంగెళ్ళ ప్రదీప్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

# శ్రీ నారాయణ స్కూల్లో వినాయక చవితి వేడుకలు

**ముందస్తు వేడుకలలో విద్యార్థుల సంబరాలు**

**సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులకు అలవర్చే వేడుక**




**కమలాపురం మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కొండాయపల్లి గ్రామంలో ఉన్న శ్రీ నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో వినాయక చవితిని పురస్కరించుకుని ముందస్తు వేడుకలు విద్యార్థుల ఉత్సాహభరిత పాల్గొనుతో ఘనంగా జరిగాయి, పాఠశాలలో విద్యార్థులు వినాయకునిలాగా అలంకరించి, భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా పాఠశాల ఆవరణ ఉత్సవ శోభను పొందింది, ఈ సందర్భంగా కరస్పాండెంట్ కుంచం అనంతరెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి ప్రాముఖ్యతను వివరిస్తూ, ఈ పండుగ భారతీయ సంస్కృతి, నైతిక విలువలకు ప్రాతినిధ్యం వహిస్తుందని, వినాయకుని ఊరేగింపు ద్వారా సమాజానికి ఐక్యత, శాంతి, సంప్రదాయాల బోధ జరుగుతుందని తెలియజేశారు, అదే విధంగా, పర్యావరణ పరిరక్షణకు దోహదపడేలా మట్టి గణపతులను ఉపయోగించాలన్నారు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు ప్రకృతికి హానికరం కావడంతో, మట్టి విగ్రహాల వాడకాన్ని ప్రోత్సహించాలని విద్యార్థులకు వివరించారు. నీటిలో సులభంగా కరిగిపోయే మట్టి విగ్రహాలే భవిష్యత్ తరాలకు మంచివని తెలిపారు, మన భారతీయ సంస్కృతిని తదుపరి తరాలకు బోధించాలంటే చిన్నతనం నుంచే పిల్లల్లో అవగాహన కల్పించాలి, పండుగలు కేవలం ఉత్సవంగా కాక, వాటి వెనుక అర్థాన్ని అర్థం చేసుకోవడమూ ముఖ్యమని అన్నారు, వినాయకుడి వేషధారణలతో విద్యార్థులు ఫాన్సీ డ్రెస్ ప్రదర్శనలో పాల్గొని, నృత్యాలు, భక్తి గీతాలతో సందడి చేశారు..

# ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి 42వ ముందస్తు జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసిన వైయస్ మనోహర్ రెడ్డి**




**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని ఎర్రగుడి పాలెం లో ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి 42వ జన్మదిన వేడుకలను కోళ్ల భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ముందస్తు జన్మదిన వేడుకలకు మున్సిపల్ వైకాపా ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, మాజీ వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి, మాజీ చైర్మన్ రసూల్, పట్టణ ఉపాధ్యక్షుడు, కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్,లు హాజరై ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి జన్మదిన కేకును కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం మాంసాహారం తో కూడిన విందును వారు నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు, స్కూల్ పిల్లలకు వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ,సుఖ సంతోషాలతో, ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు వారు తెలిపారు. ఎంపీ అవినాష్ రెడ్డి చిన్న వయసులోనే ప్రజా సేవకు అంకితమయ్యారన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను ఓపిగ్గా విని సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నాయకుడు ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారు. అవినాష్ రెడ్డి ఇలాంటి పెద్ద పదవులు మరెన్నో అధిరోహించాలని కోరుకుంటున్నట్లు వారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పురుషోత్తం, హరి, సూరి, పెద్ద వీరయ్య, రాజేష్ నాయుడు, రవికుమార్, తదితర వైకాపా నాయకులు , వార్డు ప్రజలుపాల్గొన్నారు

# బాల వెంకటయ్య కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది

**బద్వేల్ నియోజకవర్గ ఇన్చార్జ్ రితీష్ రెడ్డి**

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని బంకపాలెంలో అనారోగ్యంతో మృతి చెందిన బాల వెంకటయ్య కుటుంబానికి అండగా ఉంటానంటూ తెలుగుదేశం పార్టీ కూడా అన్నివేళలా అండగా ఉంటామని బద్వేల్ టిడిపినియోజకవర్గ ఇన్చార్జ్ రెడ్డి తెలిపారు అనంతరం బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితీష్ కుమార్ రెడ్డి, సహకారంతో ఆ కుటుంబానికి దహన సంస్కారాల కొరకు 5000 రూపాయలు సహాయం చేసినట్లు బద్వేల్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మిత్తి కాయల రమణ యాదవ్, బద్వేల్ మున్సిపాలిటీ 33 వ వార్డు కౌన్సిలర్, తెలుగుదేశం పార్టీ ఫ్లోర్ లీడర్ మిత్తికాయల సునీత యాదవ్ తెలిపారు. పార్టీని నమ్ముకుని సేవ చేసిన కార్యకర్తను తెలుగుదేశం పార్టీ వారిని అక్కున చేర్చుకొని వారికి సమస్యలు ఇచ్చిన ఎడల పార్టీ అన్ని విధాల ఆదుకుంటుందని వారు తెలిపారు అనంతరం బాల వెంకటయ్య మృతదేహానికి పూలు దండలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొని ఆయన మృతికి సంతాపం తెలిపారు.



# మానసికంగా వేధిస్తూ అదనపు కట్నం కోసం వేధింపులు

**కేసు నమోదు చేసిన ఎస్ఐ కొండారెడ్డి**

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణానికి చెందిన నగిరి పావని భర్త అయిన లక్ష్మిసెట్టి ఆకుల వెంకట నారాయణ మరియు కుటుంబ సభ్యులు తనని మానసికంగా, శారీరకంగా మరియు అదనపు కట్నం కోసం ఇబ్బందులకు గురి చేస్తున్నారని తన భర్త, అత్త, మామ, బావ, తోడి కోడలు మరియు ఇద్దరు బంధువుల మీద పోలీస్ స్టేషన్ కు వచ్చి పిర్యాదు ఇవ్వగా పోరుమామిళ్ల ఎస్సై కొండారెడ్డి కేసు నమోదు చేశారు.

# వైభవంగా ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజల కార్యక్రమాలు

### స్వామివారిని దర్శించుకున్న పలువురు భక్తులు



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేలు పట్టణంలోని సిద్ధవటం రోడ్ సుమిత్రానగర్ లో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో బాద్రపద మాసం పురస్కరించుకొని మంగళవారం తెల్లవారుజాము నుండి ఆలయ పూజారి వీరేశచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకం, ఆకు పూజ, సింధూరం అర్చన తోపాటు పలు రకాల విశేష పూజలను వైభవంగా నిర్వహించడం జరిగింది. ప్రత్యేక ఉభయ దాతలుగా నరసింహారెడ్డి సతీమణి హరిత పబ్బతి సత్యనారాయణ సతీమణి శ్రీదేవి, సూరే సుబ్బరాయుడు సతీమణి అనిత కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేయడం జరిగింది. కోరిన కోరికలు తీర్చే శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయ ఆంజనేయ స్వామి వారిని తెల్లవారుజాము నుండే పలువురు భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని ఆలయ ప్రదక్షిణలు చేసుకొని కాయా కర్పూరం సమర్పించుకుని తమ భక్తీని చాటుకున్నారు, ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ నిర్వాహకులు వల్లంకొండు వెంకటరమణ, మేనేజర్ మాడపూర్ వెంకటరమణ తోపాటు పలువురు కమిటీ సభ్యులు భక్తులకు ప్రత్యేక తీర్థప్రసాదాలను అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో పలువురు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# బొమ్మన పౌండేషన్ వారి ఆధ్వర్యంలో1000 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ

### విగ్రహాలనుచేసిన సిఐ లింగప్ప - మునిసిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** వినాయక చవితి పర్వదినంలో భాగంగా బద్వేల్ పట్టణ ప్రజలు మట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసుకొని పర్యావరణాన్ని పరిరక్షించాలని అర్బన్ సీఐ లింగప్ప, బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డిలు పేర్కొన్నారు.. మంగళవారం సాయంత్రం బద్వేల్ పట్టణంలోని మైదుకూరు రోడ్డు అన్న క్యాంటీన్ వద్ద బొమ్మన ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని 1000 మట్టి తో తయారుచేసిన వినాయక ప్రతిమలను బొమ్మన పౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా బద్వేల్ పట్టణ ప్రజలకు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బద్వేల్ సిఐ లింగప్ప, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డిలు హాజరై పట్టణ ప్రజలకు మట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టితో తయారుచేసిన ప్రతిమలను పూజించి ప్లాస్టిక్ నియంత్రించాలని దీంతో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేసిన వారవుతారన్నారు.. అలాగే పురవీధుల్లో ఆయా ఉత్సవాల కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాల వద్ద ఉత్సవాల కమిటీ వారు తగు జాగ్రత్తలు పాటించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలన్నారు.. ముఖ్యంగా ఎలక్ట్రిషన్ కు సంబంధించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు.. అనంతరం బొమ్మన పౌండేషన్ చైర్మన్ బొమ్మన సుబ్బరాయుడు కి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు ఈ కార్యక్రమంలో బొమ్మన పౌండేషన్ డైరెక్టర్ బొమ్మన విజయ్, బొమ్మన రాము, శేఖర్ రాయల్, బాల, సాయి, బొమ్మన పౌండేషన్ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

# వై.వీ.యూ.లో మొక్కలు నాటిన వీ.సీ. అల్లం శ్రీనివాసరావు



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** యోగి వేమన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు బొటానికల్ గార్డెన్ లో మొక్కలు నాటారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని బొటానికల్ గార్డెన్ కు తొలిసారిగా వచ్చిన విసి కి గార్డెన్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఏ మధుసూదన్ రెడ్డి అక్కడ పెరుగుతున్న మొక్కలను, వాటి జాతులు, మందు మొక్కలు అంతరించిపోతున్న జాతుల మొక్కల సంరక్షణ గురించి విసిగి వివరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ మధుసూదన్ రెడ్డి కృషిని వీసీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బొటానికల్ గార్డెన్ సిబ్బంది స్కాలర్లు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుని పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

### ప్రిన్సిపాల్ డాక్టర్ పి నారాయణరెడ్డి




**మైదుకూరు మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైదుకూరు ప్రిన్సిపల్ డాక్టర్ పి. నారాయణ రెడ్డి గ అధ్యక్షతన, కళాశాల ఎన్ఎస్ఎస్ మరియు వృక్ష శాస్త్ర విభాగం సంయుక్త ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా "మట్టి వినాయకుని పూజిద్దాం" అనే అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ పి. నారాయణ రెడ్డి స్వాగత ఉపన్యాసంలో మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో బాలగంగాధర్ తిలక్ మరియు అనేకమంది జాతీయ నాయకులు గణేశోత్సవ ఉద్యమాన్ని ప్రజల్లో చైతన్యం నింపడానికి వినియోగించారని గుర్తుచేశారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకుని పూజించాలని ఆయన పిలుపునిచ్చారు.ఆంగ్ల అధ్యాపకులు రాధా రామ్ మాట్లాడుతూ వినాయక చవితి వైశిష్టతను, సాంప్రదాయ పద్ధతులను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని వివరించారు. వృక్ష శాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ పి.వి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి పూజలో వినియోగించే 21 రకాల పత్రాల ఔషధ విలువలు మరియు వాటి ప్రత్యేకతలను విశదీకరించారు.తదనంతరం ప్రిన్సిపల్ డాక్టర్. పి. నారాయణరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ సుభాన్ సాహెబ్, ఆంగ్ల అధ్యాపకులు రాధా రామ్, తెలుగు అధ్యాపకురాలు అనురాధ లక్ష్మి, ఆర్ఆర్సి కోఆర్డినేటర్ అయ్యవారు రెడ్డి తదితర అధ్యాపక బృందం విద్యార్థులకు మరియు సిబ్బందికి మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.

# మట్టి గణపతి నే పూజిద్దాం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** వినాయక చవితి పర్వదినం సందర్భంగా ప్రజలందరం మట్టి గణపతి నే పూజిద్దామని భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర కోశాధికారి సి.వి.జయలక్ష్మి పిలుపునిచ్చారు. మంగళ వారం స్థానిక శ్రీరాములపేటలోని వారి ఇంటి వద్ద ఆమె కుటుంబ సభ్యుల తో కలిసి మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. అనంతరం మాట్లా డుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వినియోగం వలన పర్యావరణానికి హానికరమని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ మట్టి గణపతి ప్రతిమలనే పూజించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది సి.వి. సురేష్, బిజెపి పట్టణాధ్యక్షులు వంకదార నరేంద్ర రావ్, మార్క్ పెడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# త్రైత్ర సిద్ధాంత ప్రబోధ సేవా సమితి

### శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న జడ్పిటిసి మారెడ్డి లతారెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని బైపాస్ రోడ్డుపాత సాయి బాబా (పుష్పగిరి )పాఠశాల ప్రాంగణం 16వ తేదీ శనివారం నుండి త్రైత సిద్ధాంతం వారి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మంగళవారం శ్రీకృష్ణ జన్మాష్టమి ఊరేగింపు వేడుకలను త్రైత్ర సిద్ధాంత ప్రబోధ సేవా సమితి, హిందూ జ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ప్రతిమను ఊరేగింపుగా పట్టణములోని పూలంగళ్ళ సర్కిల్ వరకు నిర్వహించారు. స్వామి వారి గ్రామోత్సవ వేడుకల్లో జడ్పిటిసి మారెడ్డి లతా రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సేవా సమితి సభ్యులు శ్రీకృష్ణుని పాటలు ఆలపిస్తూ గ్రామోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ గ్రామ సభలో భక్తుల స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.

# జిల్లా ప్రజలకు వినాయక చతుర్థి శుభాకాంక్షలు తెలిపిన తులసి రెడ్డి



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరిసేలా ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటూ, ప్రజల ంతా ఐకమత్యం, ఆనందంతో గణపతి నవరాత్రోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. కడప జిల్లా అభివృద్ధి దిశగా పయనిస్తూ, ప్రతి రైతు, ప్రతి కూలీ, ప్రతి కుటుంబం సంతోషంగా జీవించేలా ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. సమాజంలో ఐక్యత, సౌభ్రాత్రుత్వం, సమగ్ర అభివృద్ధి నెలకొనేలా ఈ పండుగ తోడ్పడాలని అన్నారు. ఈ వినాయక చవితి అందరి జీవితాల్లో ఆరోగ్యం, సంపదను నింపాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మికతలకు ఈ పండుగ ప్రతీక అని, ప్రతి ఇంటి నుంచీ మొదలుకొని ప్రతి వీధి వరకు ఈ పండుగ ఆనందోత్సాహాలను పంచుతుందని అన్నారు. విఘ్నేశ్వరుడు శుభారంభాలకు సంకేతం, విజయానికి దారికొల్పే దేవుడని ప్రజలందరూ గణపతి ఆశీస్సులతో ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తులసి రెడ్డి తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం గణపతి నిమజ్జనాన్ని పర్యావరణహితంగా జరుపుకోవాలని, భవిష్యత్ తరాలకు పచ్చని వాతావరణాన్ని అందించటం మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. అలాగే ప్రజలు సంతోషం, శాంతి, అభివృద్ధి, ఐశ్వర్యాలతో నిండిన కొత్త ఆరంభాలు సాధించాలని, విఘ్నేశ్వరుడు అందరికీ శక్తి, ధైర్యం ప్రసాదించాలని తులసి రెడ్డి ఆకాంక్షించారు.

# ప్రభుత్వ సర్వేలు పూర్తి చేయండి

### ఎంపీడీవో సి. రామకృష్ణ



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సర్వేలను వెంటనే పూర్తి చేయాలని మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామకృష్ణ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది అందరూ కలిసి ప్రభుత్వం నిర్వహించనున్న సర్వేలను వెంటనే పూర్తి చేసి దువ్వూరు మండలంను, జిల్లాలో ముందు స్థానంలో ఉంచేలా చేయాలని ఆయన తెలిపారు. పెన్షన్లు ఎనలిజబుల్ లిస్టులో ఉండి వారు వృద్ధాప్య పెన్షన్ కి లేదా వితంతు పింఛన్ కి ఎలిజిబుల్ అయిన వారికి పెన్షన్ కన్వర్షన్ పూర్తి చేయవలసిందిగా ఎంపీడీవో తెలిపారు. 40 శాతం కంటే ఎక్కువ ఉన్న వికలాంగుల పింఛన్లు ప్రభుత్వ ఆదేశాల మేరకు నోటీసు అందజేసి వారి పింఛన్ యధావిధిగా కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని డిజిటల్ అసిస్టెంట్లు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## వినాయక చవితికి సిద్ధమైన పసిడి పురి

### వాడవాడలా ఏర్పాటు కానున్న గణేషుని ప్రతిమలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని పలు ప్రాంతాల్లో గణనాథున్ని కొలువుదీర్చేందుకు ఉత్సవ కమిటీల వారు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉత్సవ కమిటీల వారు మండపాలను సిద్ధం చేసుకుని విగ్రహాలను తమతమ మండపాల వద్దకు తరలించారు. కొందరు ఉత్సవ కమిటీల వారు రెండు, మూడు రోజు ముందే విగ్రహాలను తీసుకువెళ్లారు. సినీ హబ్, మోడంపలె బైపాస్ రోడ్డులతోపాటు పలు ప్రాంతాల్లోని విక్రయకేంద్రాల వద్ద వినాయకులను తీసుకెళ్లేందుకు వచ్చిన భక్తులతో ఆ ప్రాంతాలు. కిటకిటలాడాయి. మినీ ఆటో, లారీ, ఎద్దుల బండ్లలో వినాయక విగ్రహాను తరలించారు. జై బోలో గణేష్ మహారాజ్ అని నినాదాలు చేస్తూ విగ్రహాలను తీసుకెళ్లారు. పట్టణంలోని వైఎంఆర్ కాలనీ, రామేశ్వరం, వినాయకనగర్, వసంతపేట, మిట్టమడి వీధి, శివాలయం ఉత్సవ కమిటీలతో పాటు పట్టణంలోని అన్ని గణపతి మహొత్సవ కమిటీల వారు చవితికి ఏర్పాటు పూర్తి చేశారు. ఉత్సవ కమిటీల వారు రకరకాల రంగుల పందిళ్లతో స్టేజీలను సిద్ధం చేశారు. బుధవారం నుంచి గణనాథుని విగ్రహాలకు 3, 5, 7, 9 రోజుల పాటు పూజలు చేసి నిమజ్జనం చేయ నున్నారు. కొందరు ఉత్సవ కమిటీలవారు రోజు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. పట్టణంలో దాదాపు 1000పైగా చిన్నా పెద్ద గణపతి విగ్రహాను ఏర్పాటు చేయనున్నారు. ఉత్సవాల కోసం మండపాలను టెంపుల్ సెట్టింగ్, గుడియాతం పందిరి వివిధ రకాల సెట్టింగ్లతో అలంకరించారు. ప్రత్యేక లైటింగ్ సిస్టంను ఏర్పాటు చేశారు.

## పాకిస్తాన్ లోని భారత్ మత్స్యకారులను కాపాడిన కోస్ట్ గార్డ్‌ను అభినందించిన రితేష్ రెడ్డి



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలోని కొండపేట గ్రామానికి చెందిన పాలకొలను రమణ రెడ్డి కి శతృదేశమైన పాకిస్తాన్ లో చిక్కుకున్న భారతీయ మత్యకారులను కాపాడిన ఇండియన్ కోస్ట్ గార్డ్ రమణా రెడ్డి ని టీడీపి బద్వేలు ఇంచార్జ్ రితేష్ రెడ్డి అభినందించారు.. మంగళవారం కల సపాడు మండలం లో కొండపేట గ్రామానికి చెందిన పాలకొలను రమ ణారెడ్డి ని (కోస్ట్ గార్డ్) కలిసి ఆయన సన్మానించారు రితేష్ రెడ్డి.. మాట్లా డుతూ గడచిన నాలుగేళ్లుగా దేశసేవలో మమేకమై రమణారెడ్డి పాకిస్తాన్ లో చిక్కుకున్న భారతీయులైన మత్యకారులను కాపాడినట్లు వివరించారు.. పాకిస్తాన్ గడ్డపై దాదాపు మూడు గంటల పాటు ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి పోరాడటం జరిగిందన్నారు.. గుజరాత్ సముద్ర తీరంలో సాగిన పోరాటంలో పాల్గొన్న వీరుల్లో రమణారెడ్డి ఒకరని గర్వంగా చెప్పుకొచ్చారు.. దేశసేవలో పాల్గొన్న రమణారెడ్డి కి జన్మనిచ్చిన తలిద ంద్రులైన నారాయణరెడ్డి వీరమ్మలను రితేష్ రెడ్డి అభినందించారు.. రమణా రెడ్డికి ఆగస్టు 25 న రాష్ట్రపతి ద్రౌపది ముర్మ చేతుల మీదుగా సాహస అవార్డు అందుకున్నారు.. ఈ కార్యక్రమంలో కలసపాడు మండల టిడిపి నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు యువకులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలి

### మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని, ప్రజలు ఎటువంటి కలహాలు గొడవలు లేకుండా శాంతియుతంగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని మైదుకూరు డిఎస్పీ రాజేంద్రప్రసాద్ కోరారు. వినాయక చవితి ఉత్సవ కమిటీలు కచ్చితంగా విగ్రహం వద్ద 24 గంటలు ఉండాలని, భద్రత శుభ్రత సౌకర్యాలను దగ్గరుండి పర్యవేక్షిం చాలన్నారు. విద్యుత్ సరఫరా నిరంతంరంగ ఉండేటట్లు ఏర్పాటు చేసుకోవాలని, ఎటువంటి అంతరాయం రాకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకో వాలన్నారు. అగ్నిమాపక సిబ్బందితో మాట్లాడి ఫైర్ సేఫ్టీ కి సంబంధించిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి విగ్రహం వద్ద సీసీ కెమెరాలు అమర్చుకో వాలన్నారు. అసభ్యకరమైన ప్రదర్శనలు, పాటలు పెట్టడాన్ని పూర్తిగా నిషేధిస్తు న్నామని, వినాయక చవితి ఉత్సవ్ కమిటీ సభ్యులు దీనికి సహక రించాలన్నారు. ఊరేగింపు సమయంలో మద్యం సేవించకుండా, పిల్లలు మహిళలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిమజ్జనం సమయంలో పలు జాగ్రత్తలు తీసుకోవడమే కాకుండా సూర్యాస్తమయానికి ముందే పూర్తి చేయాలన్నారు. వినాయక ఉత్సవ కమిటీలు వినాయక మండపాల వద్ద కమిటీ సభ్యుల ఫోన్ నెంబర్లు ప్రదర్శించాలని అలాగే పోలీస్ స్టేషన్, అగ్నిమాపక నెంబర్లు స్పష్టంగా కనిపించేలా బోర్డులు ఏర్పాటు చేయా లన్నారు. పైచేసిన సూచనలన్నీ ప్రతి ఒక్కరూ పాటించాలని, పండుగ ప్రశా ంతంగా భద్రతగా ముగిసేలా అందరూ పోలీసులకు సహకరించాలన్నారు.

## మట్టి గణపతి విగ్రహాలను పంపిణి చేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** వినాయక చవితి పర్వదినం సందర్భంగా స్టార్ ఫౌండేషన్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో, స్నాక్ సిటీ కేఫ్ వారి సహకారంతో మంగళవారం దాదాపు 200మట్టి విగ్రహాలను మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వాములవ్వాలని, కులమాతాలకు అతీతంగా ముస్లిం యువకులు చేస్తున్న ఈకార్యక్రమం అందరికి ఆదర్శమని అభినందించారు. మట్టి గణపతిని పూజించి, పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు సిరాజుద్దీన్, చలపతి, కలిమ్, సమీర్, ధీరేంద్ర, నాగరాజు వార్డు నాయకులు ప్రతాపరెడ్డి, రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## 300 వినాయక విగ్రహములు ఉచితంగా పంపిణీ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో వినాయక చవితిని పురస్కరించుకుని శివాలయం వీధి నుండి గల నెక్స్ట్ టి.వి. షో రూమ్ వద్ద వినాయక విగ్రహాలు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సి.వి.సురేంద్ర బాబు మరియు ప్రముఖ న్యాయవాది ఆర్.వి శేషయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.వి. సురేంద్రబాబు మాట్లాడుతూ ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ తరపున ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషమని తెలిపారు. ప్రముఖ న్యాయవాది ఆర్.వి. శేషయ్య మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా సేవా సంస్థ నిర్వాహకులు ఇటువంటి కార్యక్రమం చేయడం అభినందనీయమని తెలిపారు. ఆదరణ సంస్థ అధ్యక్షుడు బైసాని సత్యనారాయణ మాట్లాడుతూ గత 4 సంవత్సరముల నుండి మా సంస్థలోని సభ్యుల సహకారంతో ంమట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషమని అలాగే 5వ సంవత్సరం కూడా మా సంస్థలోని సభ్యులు క్రిష్టిపాటి నందకిషోర్, ముడియం సురేష్, బండి లక్ష్మీదేవి గార్ల సహాయముతో 300 మట్టి విగ్రహాలు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి కుండా మాధవ సభ్యురాలు బండి లక్ష్మీదేవి పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం

### ధరణి క్రాప్ కేర్ మట్టి వినాయకుల వితరణ



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మండలంలోని ధరణి క్రాప్ట్ కేర్ అధ్యక్షులు మోదిన్ పీరా మరియు పులివెందుల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో మట్టి వినాయకులను రైతులకు దాదాపు 100 వినాయకుల విగ్రహాలను పంపిణీ చేశామని వారు అన్నారు. వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి మాట్లాడుతూ పర్యావరణ హిత వినాయక చవితి సందర్భంగా రైతు బంధువులకు, గ్రామ ప్రజలకు మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడుచున్నది.కార్యక్రమ లక్ష్యం రసాయన రహిత మట్టి వినాయక విగ్రహాల వినియోగం ప్రోత్సహించడం. నీరు, మట్టి కాలుష్యం తగ్గించడం.పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడం. ఈ కార్యక్రమానికీ మండల వ్యవసాయ అధికారులు చెన్నారెడ్డి వివి.రమణారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని రైతులకు మట్టి వినాయక ప్రతిమను అంధజేసారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి మాట్లాడుతూ పర్యావరణాన్ని సంరక్షించే భాధ్యత ప్రతి ఒక్కరికి వుంది.ఈ పండుగకి రైతులు మట్టివినాయకులను పూజించి నిమార్జనం రోజు రైతులు వారి పొలాలలో ఒక బకెట్ నీళ్ళు తీసుకొని అందులో నిమర్జనం చేసి ఆ నీరు మొక్కల దగ్గర పోసుకోవాలన్నారు.అందరు రైతులు మరియు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని పర్యావరణ హిత వినాయక చవితిని విజయవంతం చేయగలరని హృదయపూర్వక ఆహ్వానం.

# ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోండి

### పులివెందుల రూరల్ సిఐ ఎన్.వి.రమణ

**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని లింగాల పోలీస్ స్టేషన్ లో పులివెందుల రూరల్ సిఐ ఎన్.వి రమణ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవ కమిటీలతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో లింగాల పోలీస్ స్టేషన్ పరిధిలో 63 విగ్రహాలకు అనుమతులు ఇచ్చామని ఆయన తెలియజేశారు. వినాయక చవితి పండుగను శాంతియుతంగా ఇటువంటి సమస్యలు లేకుండా జరుపుకోవాలి అని కమిటీ సభ్యులకు వివరించారు. వినాయక నిమజ్జనాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలనీ, ఏవైనా ప్రమాదాలు గొడవలు జరిగితే వాటికి పూర్తి బాధ్యత కమిటీ సభ్యులదే అని ఆయన అన్నారు.అలాగే నిమజ్జనం తర్వాత తిరుగు ప్రయాణంలో ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చ



రించారు.సమావేశంలో లింగాల ఏఎస్ఐ,శేషయ్య సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
KADAPA
కడప జిల్లా
బుధవారం
27 ఆగష్టు 2025

## లింగాల సర్వసభ్య సమావేశంలో 77 లక్షల రూపాయల దుర్వినియోగం వివాదం

**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం ఎంపీపీ అలవలపాటి రమాదేవి అధ్యక్షతన జరిగింది. మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ సచివాలయ సిబ్బంది, 16 విభాగాల అధికారులు హాజరయ్యారు. సమావేశంలో ప్రధానాంశంగా నిలిచింది 5వ ఆర్థిక సంఘం నిధులు రూ.77 లక్షలు అక్రమ వినియోగం. ఈ అంశంపై ప్రశ్నలకు ఎంపీడీవో ఆదినారాయణ రెడ్డి సమాధానమిస్తూ జూన్‌లోనే ఈ అవకతవకలు బయటపడ్డాయి. అప్పటి అధికారులు, సిబ్బంది కుమ్మక్కై మూడు సంవత్సరాల కాలంలో చెక్కుల ద్వారా నిధులను మింగేశారు. ఇప్పటికే జిల్లా పరిషత్ సీఈఓ విచారణ జరిపారు. త్వరలోనే సంబంధితులపై చర్యలు తీసి, రికవరీ చేస్తారు అని తెలిపారు.

### ఎంపీపీ రమాదేవి ఆగ్రహం వ్యక్తం చేస్తూ

ప్రజల కోసం ప్రభుత్వం కేటాయించిన నిధులను అధికారులు దుర్వినియోగం చేయడం సిగ్గుచేటు. మేము ఇప్పటికే జడ్పీ సీఈఓ, కలెక్టర్‌ల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లాం. అప్పటి పరిపాలన అధికారి కె. సురేంద్రనాథ్, ప్రస్తుత యేవో, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ మరియు ఏవో లోకేష్ కలిసి ఈ మొత్తాన్ని మింగేశారు. వీరిపై కఠిన చర్యలు తప్పనిసరిగా ఉండాలి అని స్పష్టం చేశారు.సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి పనులు చేపట్టాలంటే నిధులు అందడం లేదు. ఇలాంటి అక్రమాల వలన మా గ్రామాలు వెనుకబడి పోతున్నాయి అని వేదన వ్యక్తం చేశారు.డాక్టర్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల విశ్వాసం పెరుగుతోంది. త్వరలో క్యాన్సర్ అవగాహన కార్యక్రమాలు ప్రారంభిస్తాం. లింగాల హాస్పిటల్‌లో ప్రసవాలు జరగేలా ప్రజలను ప్రోత్సహిస్తున్నాం. 104 వాహనం అందుబాటులో లేని గ్రామాల సమస్యకు ప్రత్యామ్నాయ పరిష్కారం చూపుతాం అని అన్నారు. ఏవో రమేష్ వివరించుతూ మండలంలో యూరియా కొరత రాకుండా చర్యలు తీసుకున్నాం. ప్రభుత్వ రాయితీతో రైతులకు పిచికారీ డ్రోన్‌లు అందుబాటులో ఉన్నాయి. రైతులు వేసిన పంటలకు మాత్రమే ఇన్సూరెన్స్ పొందగలరు. ఈ నెల 31 వరకు పంటల



నమోదు గడువు ఉంది. అందరూ తప్పకుండా నమోదు చేసుకోవాలి అన్నారు.

### ఎంఈఓ రామకృష్ణయ్య మాట్లాడుతూ

మండలంలో త్వరలో సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు కానుంది. తల్లికి వందనం పథకంలో కొందరికి అదనపు నిధులు జమ అయ్యాయి. వాటిని రికవరీ చేసి ప్రభుత్వ ఖాతాలో జమ చేస్తాం. విద్యార్థులందరికీ ఐడీ కార్డులు అందించేందుకు దాతలు ముందుకు రావాలి అని కోరారు.

**తహశీల్దార్ ఈశ్వరయ్య మాట్లాడుతూ**

లింగాల మండలం రెవెన్యూ శాఖ జిల్లా స్థాయిలో ఉత్తమ స్థానంలో ఉంది. ఆగస్టు 15న కలెక్టర్ చేతులమీదుగా పురస్కారం అందుకున్నాం. అన్నదమ్ముల పొలాలకు సంబంధించి సబ్డివిజన్ చేసుకోవాలని రైతులకు సూచిస్తున్నాం అని తెలిపారు. అలాగే లింగాల మండలం లో అన్ని గ్రామాలలో రీ సర్వే జరుగుతుందని ఈ రీ సర్వేలో అన్నదమ్ముల సంబంధించి ఎవరు వివాదం పెట్టుకోకుండా ప్రతి ఒక్కరు సహకరించాలని తాసిల్దార్ ఈశ్వరయ్య అన్నారు.

### మండల సమావేశానికి రాని అధికారులు

అటవీ, పశువైద్య, విద్యుత్, గృహనిర్మాణ వంటి కీలక శాఖల అధికారులు సమావేశానికి హాజరు కాకపోవడం మండల ప్రజాప్రతినిధులలో తీవ్ర అసంతృప్తికి దారి తీసింది. గతంలోనూ వారు గైర్హాజరైనట్టు గుర్తుచేస్తూ విమర్శలు వెల్లువెత్తాయి.

## పండుగ సందర్భముగా ట్రాఫిక్ వల్ల ప్రజలు ఇబ్బందికి గురికాకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు

### అర్బన్ సీఐ లింగప్ప ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణ



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** వినాయక చవితి పండుగ సందర్భంగా మంగళవారం సాయంత్రం పట్టణ పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు స్వామివారికి సంబంధించిన పూజా సామాగ్రి కొనుగోలు చేసుకునేందుకు అధిక సంఖ్యలో పట్టణానికి చేరు కొనే సందర్భంలో ప్రజలకు అందుబాటులో ఉండేందుకు నాలుగు రోడ్ల సమీపంలోని అమ్మకాలు చేపట్టడంతో ప్రధాన రహదారి గుండా ప్రయాణించే వాహనదారులకు అంతరాయం కలుగుతుందని అదేవిధంగా విశేష సంఖ్యలో భక్తులు వాహనాలలో గణనాధుని తమ తమ గ్రామ పరిధిలోకి అదేవిధంగా పట్టణంలో కొలువు చేర్చేందుకు పట్టణానికి రావడం వల్ల ట్రాఫిక్ అంతరాయం కలిగి ఇబ్బందులకు గురవుతారని సంకల్పంతో ప్రజలకు వాహనాలకు ఎక్కడ ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా సీఐ లింగప్ప తమ పోలీస్ సిబ్బంది ద్వారా నాలుగు రోడ్ల కూడలి లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి అదేవిధంగా సిఐ లింగప్ప ప్రధాన కూడలిలో పర్యవేక్షిస్తూ వాహనాలు ట్రాఫిక్ లో ఇబ్బందులకురి కాకుండా పోలీస్ సిబ్బందికి సూచనలు ఇస్తూ ట్రాఫిక్ నియంత్రణ చేపట్టారు. ప్రజలకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవడం వలన వాహన ఆదారులు సజావుగా గణనాధుని అధిక వాహనాలలో మంగళ వాయిద్యాలతో భక్తుల కేరింతల నడుమ వినాయకుని ప్రతిమలు భారీగా ఉత్సవ కమిటీ సభ్యులుతీసుకువెళ్లడం జరిగింది.

## రాష్ట్రస్థాయి పోటీలకు భారతి స్కూల్ విద్యార్థిని ఎంపిక

### విద్యార్థిని వైశాలికి అభినందనలు - ప్రిన్సిపాల్ సి కిషోర్ కుమార్



**కమలాపురం మేజర్‌న్యూస్ :** రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు డిఏవి భారతి స్కూల్ కు చెందిన పదవ తరగతి విద్యార్థిని పి వైశాలి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ సి, కిషోర్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 24వ తేదీన రాజంపేటలో ప్రభుత్వ హైస్కూల్లో జరిగిన జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ , పోటీలలో పాల్గొన్న వైశాలి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు, కాగా ఈనెల 29 నుంచి 31వ తేదీ వరకు ప్రకాశం జిల్లా చేవూరులో జరిగే రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ సీనియర్ విభాగం పోటీలలో ఆ విద్యార్థిని పాల్గొంటుందన్నారు. కాగా భారతి సిమెంట్ సీఎంఓ, సాయి రమేష్, హెచ్ ఆర్ గోపాల్ రెడ్డి, ఐ ఆర్ అండ్ పి ఆర్ చీఫ్ భార్గవ రెడ్డి, డి ఏ వి ప్రాంతీయ అధికారి శేషాద్రి తదితరులు వైశాలి తో పాటు పీడీ రామచంద్ర ను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో సైతం రాణించాలని వారు కోరారు..

## లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సెక్టార్ మీటింగ్

### డాక్టర్, డి.ప్రసన్నకుమార్




**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ డి. ప్రసన్న కుమార్ మాట్లాడుతూ సెక్టార్ మీటింగ్ ఏర్పాటు చేయటం జరిగింది. ఈ మీటింగ్ లో డాక్టర్ గర్భిణీ స్త్రీల నమోదు పై ఆరోగ్య సిబ్బంది చర్చించి మంత్లీ టార్గెట్స్ ను పూర్తి చేయాలి, పీహెచ్ లో కాన్పు చేయటానికి కావాలిసి వసతులు ఉన్నాయని ఆయన అన్నారు.డాక్టర్ గౌతమి మాట్లాడుతూ ఫీల్డ్ స్టాఫ్ అందరు మీ గ్రామాలలో వున్నా గర్భవతులకు ముందు కాన్పు మరియు రొండవ కాన్పు సాధారణగా అయిన వారిని వెంట వుంది పీహెచ్ సి తీసుకొని వాస్తే కాన్పు చేసి, బిడ్డకు '0' డోస్ వాక్సిన్ వేసి తల్లీ కి జే ఎస్ వై పథకం కింద 1000 వారి అకౌంట్ కు వేస్తారన్నారు.మరియు సెప్టెంబర్ మాసంలో జరగబోవు న్ సి డి 4.0 క్యాన్సర్ వ్యాధి గుర్తింపు కోసం స్క్రినిగ్ చేయు విధానం పై సిబంద్ధి కి ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ కుసుమకుమారి, ఆసియా బేగం, ఏఎన్ఎంలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీల్లో విద్యార్థి కి ద్వితీయ స్థానం




**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీల్లో జిల్లా విద్యార్థి ప్రతిభ చాటారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహించిన జిల్లా స్థాయిలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ కాంపిటీషన్ లో మొదటి బహుమతి బహుమతి గెలిచి రాష్ట్రస్థాయి క్విజ్ కాంపిటీషన్ లో ద్వితీయ బహుమతి నివాసి విష్ణు కాంత్ దక్కించుకున్నారు.ఈ విద్యార్థి జమ్మల మడుగు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. గెలిచినటువంటి జిల్లా వైద్య ఆరోగ్యశా ఖాధికారి డా. శ డాక్టర్ కె.నాగరాజు,అడిషనల్ డిఎంహెచ్వో డాక్టర్ రవి బాబు , జిల్లా క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ వి. భాస్కర్, జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ అధికారి వెంకటేశ్వర్లు విద్యార్థిని అభినందించడం జరిగింది. వీరికి సంబంధించిన ప్రశంస పత్రాన్ని , బహుమతి జాతీయస్థాయి పోటీల తరువాత జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతిని అందచేయడం జరుగుతుంది.

## రైతుల సమస్యలు తీర్చడానికే 'పొలం పిలుస్తోంది'




**అట్లూరు, మేజర్‌న్యూస్ :** అట్లూరులో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం అట్లూరు మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి గ్రామంలోని రైతుల ందరూ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట వేసిన ప్రతి రైతు కూడా పంటను నమోదు చేసుకోవాలని నమోదు చేసుకున్న వారికి ప్రభుత్వం అందజేసే రాయితీలు రైతులకు వర్తిస్తాయని ఎన్ఎఫ్ ఎంఎస్ పథకం కింద రైతులకు యూరియా 50% రాయితీతో అందజేస్తామని పురుగు మందులు జిప్సం కూడా ప్రభుత్వం త్వరలో రైతులకు అందిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు శ్రీనాథ్, రైతులు పాల్గొన్నారు

## ఆల్ ఇండియా పాస్టర్స్ ఫెడరేషన్ కమిటీ నియామకం

**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** ఆల్ ఇండియా పాస్టర్స్ ఫెడరేషన్ నగర కమిటీ కార్యవర్గ సమావేశం ఏఐపిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జమ్మలమడుగు నగర అధ్యక్షులు బోనం ప్రభుదాసు , ప్రధాన కార్యదర్శి వై ఎలీషా ఆధ్వర్యంలో జమ్మలమడుగు ఘలోజరిగింది. కార్యక్రమానికి జమ్మలమడుగు లోని ప్రముఖ దైవ సేవకులు హాజరయ్యారు .దైవ సేవకులు ఏఐపిఎఫ్ నగర కమిటీలో చేరుటకు 13 మంది సేవకులు ముందుకొచ్చారు .వారికి నియామక పత్రములు అందజేయడం జరిగింది. ఆల్ ఇండియా పాస్టర్స్ ఫెడరేషన్ కడపజిల్లా అధ్యక్షులు రెవ డా మల్లెం విజయభాస్కర్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .వారు మాట్లాడుతూ ఆల్ ఇండియా పాస్టర్స్ ఫెడరేషన్ ప్రణాళిక ఉద్దేశములను తెలిపారు. అంతేకాకుండా క్రైస్తవ పాస్టర్ల సంక్షేమ కొరకు చేస్తున్న కృషిని గురించి తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులు గా టిడిపి క్రిస్టియన్ మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు. చదిపిరాళ్ల రమేష్ రెడ్డి , అలాగే సి ఎస్ ఐ క్యాంబెల్ హాస్పిటల్ డాక్టర్ అగస్టిన్ రాజు హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానితులుగా బిషప్ సంతోష్ , జీసస్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జమ్మలమడుగు అధ్యక్షులు ఆగస్టిన్ రాజు హాజరయ్యారు. ఎంపికైన జమ్మలమడుగు నగర కమిటీ గా ఎంపిక వారిని శాలువాలతో సన్మానించారు. జిల్లా అధ్యక్షులు స్టేట్ జాయింట్ సెక్రెటరీ రెవ డా మల్లెం విజయ భాస్కర్ జిల్లా కమిటీ వారు నియామక పత్ర ములు అందజేయడం జరిగింది.ఆల్ ఇండియా పాస్టర్స్ ఫెడరేషన్ జమ్మల మడుగు నగర్ కమిటీ సిటీ కోఆర్డినేటర్ ఎల్ పుష్ప రాజు గౌరవ సలహాదారులు పాస్టర్ ఆర్ అఖిల్ సామిల్




అధ్యక్షులు పాస్టర్ బోనం ప్రభుదాస్ , ప్రధాన కార్యదర్శి పాస్టర్ ఎలీషా సెక్రెటరీగా ఎన్ జోసఫ్ జాయింట్ సెక్రటరీగా జకరయ్య ట్రెజరర్. బి శేఖర్ , ఉపాధ్యక్షులు డి సురేంద్ర శామ్యూల్ , ఆర్ మార్కు ఎగ్జిక్యూటివ్ నెంబర్ దార మనోహర్ ఎంపికయ్యారు

# వినాయకుని పుట్టినరోజునే వినాయక చవితి పర్వదినం

## నేడు వినాయక చవితి పర్వదినం - వాడవాడలా కొలువుదీరనున్న గణేశుడు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** వినాయక చవితి, భారతీయుల అతిముఖ్య పండుగలలో ఇది ఒక పండగ. పార్వతి, పరమేశ్వరుల కుమారుడైన వినాయకుని పుట్టినరోజునే వినాయక చవితిగా జరుపుకుంటారు. భాద్రపద మాసం శుక్ల చతుర్థి మధ్యాహ్న శుభ సమయంలో హస్త నక్షత్రం రోజున చవితి ఉత్సవాలు ప్రారంభం అవుతాయి.

### చరిత్ర

1892 లో ప్రజా వ్యతిరేక అసెంబ్లీ చట్టం ద్వారా హిందూ సమావేశాలపై బ్రిటిష్ ప్రభుత్వం నిషేధాన్ని విధించింది. భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడు లోకమాన్య తిలక్, బ్రిటీష్ వారిపై భారత స్వాతంత్ర్యోద్యమం మద్దతుగా ప్రజలందరిలో జాతీయ స్ఫూర్తి రగిలించే ఏ చిన్న అవకాశాన్ని వదిలిపెట్టలేదు. దేశవ్యాప్తంగా అందరినీ ఒక్కటి చేసే సంకల్పంతో ఇప్పుడు నిరంతరంగా సాగుతున్న గణపతి ఉత్సవాలు, శివాజీ ఉత్సవాలు మొదటిసారిగా ప్రారంభించి సాధించాడు. భారతీయుల పూజా మందిరాల్లో జరిగే గణేశ పూజకు సామూహికమైన, సామాజికమైన, సార్వజనీనమైన ప్రాధాన్యత అందించడంలో అతను చేసిన కృషి అనన్య సామాన్యం.

### విఘ్నేశ్వరుని కథ

సూత మహాముని శౌనకాది మహా మునులకు విఘ్నేశ్వరుని కథ ఇలా చెప్పాడు. పూర్వం గజ రూపం కల రాక్షసుడొకడు పరమ శివుని కొరకు ఘోరమైన తపస్సు చేసాడు. అతని తపస్సుకు మెచ్చి భక్త సులభుడైన పరమేశ్వరుడు ప్రత్యక్షమై 'భక్తా! నీ కోరికేమి?' అని అడుగగా, ఆ రాక్షసుడు, స్వామీ! నీవు ఎల్లప్పుడూ నా ఉదరం నందే నివసించాలి' అని కోరాడు. శివుడు అతని కోరికను మన్నించి, గజాసురుని కడుపులో ప్రవేశించి నివసించసాగాడు. కొద్ది రోజులకు పార్వతీ దేవికి ఈ విషయం తెలిసి చాలా విచారించి, మహా విష్ణువును ప్రార్థించి, 'ఓ దేవదేవా! ఇంతకు ముందు కూడా మీరే నా భర్తను యుక్తితో భస్మాసురుని బారి నుంచి కాపాడారు. ఇప్పుడు కూడా మీరే ఏదైనా ఉపాయంతో, మహా శివుని కాపాడవలసింది' అని వేడుకుంది. శ్రీహరి ఆమెకు ధైర్యం చెప్పి పంపించి వేశాడు.

శ్రీహరి గంగిరెద్దు మేళమే సరైన ఉపాయంగా తలచి, నందీశ్వరుని గంగిరెద్దుగా, బ్రహ్మాది దేవతలను వివిధ వాయిద్యకారులుగా మార్చి, గజాసురుని పురానికి వెళ్లి సన్నాయి వాయిస్తూ, నందిని ఆడించారు. దానికి తన్మయుడైన గజాసురుడు 'మీకేం కావాలో కోరుకోండి!' అనగా, విష్ణుమూర్తి 'ఇది మహమైన నందీశ్వరుడు. శివుని వెతుక్కుంటూ వచ్చింది. కాబట్టి నీ దగ్గర ఉన్న శివుడిని ఇచ్చెయ్యి' అని అడిగాడు. వెంటనే ఆ కోరిక కోరింది వేరెవరో కాదు, సాక్షాత్తూ శ్రీ మహావిష్ణువే అని గ్రహించాడు. తనకిక మరణం తథ్యం అని గ్రహించి, శివునితో 'నా శిరస్సును లోకమంతా ఆరాధించబడేటట్లుగా అనుగ్రహించి, నా చర్మం నీ వస్త్రంగా ధరించమని' వేడుకొన్నాడు.

అభయమిచ్చిన తరువాత, విష్ణుమూర్తి నందికి సైగ చేయగా, నంది తన కొమ్ములతో గజాసురుని చీల్చి చంపాడు. బయటకు వచ్చిన శివుడు శ్రీహరిని స్తుతించాడు. అప్పుడు విష్ణుమూర్తి 'ఇలా అపాత్ర దానం చేయకూడదు. దుష్టులకిలాంటి వరాలిస్తే పాముకు పాలు పోసి పెంచినట్టవుతుంది' అని చెప్పి అంతర్థానమయ్యాడు.

### వినాయక జననం

కైలాసంలో పార్వతీ దేవి శివుని రాక గురించి విని, చాలా సంతోషించి, తల స్నానం చేయటానికై నలుగు పెట్టుకుంటూ, ఆ నలుగుతో ఒక బాలుని రూపాన్ని తయారు చేసి, ఆ బొమ్మకు ప్రాణం పోసి ద్వారం వద్ద కాపలాగా ఉంచి, ఎవరినీ రానివ్వ వద్దని చెప్పింది. ఆ బాలుడు సాక్షాత్తూ పరమేశ్వరునే ఎదుర్కొని తల్లి ఆనతి నెర వేర్చాడు. ఆ ధిక్కారానికి కోపం వచ్చిన పరమశివుడు అతని శిరచ్ఛేదంగావించి లోపలికి వెళ్లాడు. అప్పటికే పార్వతీ దేవి స్నానం ముగించి చక్కగా అలంకరించుకుని, పతిదేవుని రాకకై ఎదురు చూస్తోంది. శివునికి ఎదురెళ్లి ప్రియ సంభాషణలు చేస్తుండగా ద్వారం దగ్గర ఉన్న బాలుని విషయం వచ్చింది. శివుడు చేసిన పని విని ఎంతో దుఃఖించగా, శివుడు కూడా చింతించి, గజాసురుని శిరస్సును అతికించి ఆ బాలుని బ్రతికించాడు. అందువల్ల 'గజాననుడు'గా పేరు పొందాడు. అతని వాహనం అనింద్యుడనే ఎలుక. గజాననుడు తల్లిదండ్రులను భక్తి శ్రద్ధలతో కొలిచేవాడు. కొన్నాళ్లకు పార్వతీ పరమేశ్వరులకు కుమార స్వామి పుట్టాడు. అతని వాహనం నెమలి. అతను మహా బలశాలి.

### విఘ్నేశాధిపత్యం

ఒక రోజు దేవతలు, మునులు పరమేశ్వరుని దగ్గరకు వెళ్లి 'మాకు ఏ పనిచేసినా విఘ్నం రాకుండా కొలుచుకోవడానికి వీలుగా ఒక దేవుడిని కనికరించమని' కోరారు. ఆ పదవికి గజాననుడు, కుమార స్వామి ఇద్దరూ పోటీ పడ్డారు. ఆ సమస్య పరిష్కరించడానికి శివుడు, 'మీలో ఎవరైతే ముల్లోకాలలోని అన్ని పుణ్య నదులలో స్నానం చేసి ముందు వస్తారో, వాళ్లే ఈ పదవికి అర్హులు' అన్నాడు. దానికి అంగీకరించిన కుమార స్వామి వెంటనే తన నెమలి వాహనమెక్కి వెళ్లి పోయాడు. గజాననుడు మాత్రం చిన్న బోయిన ముఖంతో 'తండ్రీ! నా బలాబలాలు తెలిసీ మీరిలాంటి షరతు విధించటం సబబేనా? నేను మీ పాద సేవకుడిని కదా! నా మీద దయ తలచి ఏదైనా తరుణోపాయం చెప్పమని కోరాడు. అంతట శివుడు దయతో ఈ మంత్రం చెప్పాడు.

**"సకృన్ నారాయణే త్యుక్త్వా పుమాన్ కల్పశత త్రయం! గంగాది సర్వతీర్థేషు స్నాతో భవతి పుత్రక!'**

కుమారా! ఇది నారాయణ మంత్రం! ఇది ఒకసారి జపిస్తే మూడు వందల కల్పాలు పుణ్య నదులలో స్నానం చేసినట్టవుతుంది. షరతు విధించిందీ తండ్రే, తరుణోపాయం చూపిందీ తండ్రే కాబట్టి, ఇంక తాను గెలవగలనో లేదో, కుమార స్వామి తిరుగుతూ ఉంటే నేను ఇక్కడే ఉండి ఎలా గెలుస్తాను? అని సందేహించకుండా, ఆ మంత్రం మీద భక్తి శ్రద్ధలతో జపించుచూ, మూడు మార్లు తల్లిదండ్రులకు ప్రదక్షిణ చేసి కైలాసంలోనే ఉండి పోయాడు. అక్కడ కుమార స్వామికి, మూడు కోట్ల యాభై నదులలో, ఏ నదికెళ్లినా అప్పటికే గజాననుడు ఆ నదిలో స్నానం చేసి తనకెదురు వస్తున్నట్లు కనిపించే వాడు. అన్ని నదులూ తిరిగి, కైలాసానికి వచ్చేసరికి అన్నగారు, తండ్రి పక్కనే ఉన్నాడు. తన అహంకారానికి చింతించి, 'తండ్రీ! అన్నగారి మహిమ తెలియక ఏదో అన్నాను. నన్ను క్షమించి అన్నకు ఆధిపత్యం ఇవ్వండీ' అన్నాడు. ఆ విధంగా భాద్రపద శుద్ధ చవితి రోజు గజాననుడు, విఘ్నేశ్వరుడైనాడు. ఆ రోజు అన్ని దేశాల లోని భక్తులందరూ విఘ్నేశ్వరునికి అనేక రకాలైన పిండి వంటలు, కుడుములు, టెంకాయలు, పాలు, తేనె, అరటి పళ్లు, పానకం, వడ పప్పు సమర్పిస్తారు. విఘ్నేశ్వరుడు, తృప్తి పడి తిన్నంత తిని, తన వాహనానికి పెట్టి, తీసుకెళ్ల గలిగినంత తీసుకుని భుక్తాయాసంతో చీకటి పడే వేళకు కైలాసం చేరుకున్నాడు. ఎప్పటిలాగా తల్లి దండ్రులకు వంగి నమస్కారం చేయబోతే తన వల్ల కాలేదు. చేతులసలు నేల కానితేనా? పొట్ట వంగితేనా? అలా విఘ్నేశ్వరుడు అవస్థ పడుతుంటే, శివుని శిరస్సుపై ఉన్న చంద్రుడు పక పకా నవ్వాడు. చంద్రుని చూపు సోకి వినాయకుని పొట్ట పగిలి కుడుములన్నీదొర్లు కుంటూ బయటకు వస్తాయి. పార్వతీ దేవి దుఃఖించుచూ, చంద్రుని ఇలా శపించింది. 'ఓరి పాపాత్ముడా! నీ చూపు తగిలి నా కొడుకు మరణించాడు. అందుకని నిన్ను చూసిన వాళ్లు, పాపాత్ములై నీలాపనిందలు పొందుతారు.'

### ఋషి పత్నులు నీలాప నిందలు పొందుట

ఆ సమయంలోనే సప్త ఋషులు యజ్ఞం చేస్తూ తమ భార్యలతో అగ్నికి ప్రదిక్షణాలు చేస్తున్నారు. అగ్ని దేవుడు ఆ ఋషి పత్నులను చూసి మోహించాడు. కాని ఋషుల శాపాలకు భయ పడ్డాడు. అతని కోరిక గ్రహించిన అగ్ని దేవుని భార్య, ఒక్క అరుంధతీ రూపం తప్ప మిగతా అందరి రూపం ధరించి అతనికి ప్రియం చేసింది. ఋషులది చూసి తమ భార్యలేనని తలచి వాళ్లను వదిలి వేసారు. దీనికి కారణం, వారు చంద్రుని చూడటమే! దేవతలు, మునులు వెళ్లి శ్రీ మహా విష్ణువుకు విన్నవించుకోగా ఆయన సర్వజ్ఞుడు కాబట్టి, అసలు విషయం తెలుసుకుని ఋషులకు వివరించి, వాళ్ల కోపం పోగొట్టాడు. కైలాసానికి వచ్చి విఘ్నేశ్వరుని పొట్టను పాముతో కుట్టించి అమరత్వాన్ని ప్రసాదించాడు. అప్పుడు దేవతలు మొదలగు వారంతా 'ఓ పార్వతీ! నీవిచ్చిన శాపం వల్ల లోకానికే ముప్పు. నీ శాపాన్ని ఉపసంహరించు' అన్నారు. పార్వతి కూడా తన కుమారుని ముద్దాడి, 'ఏ రోజైతే చంద్రుడు నా కుమారుడిని చూసి నవ్వాడో ఆ రోజు చంద్రుని చూడ రాదు' అని శాపోపశమనాన్ని కలుగ చేసింది. ఆ రోజు భాద్రపద శుద్ధ చతుర్థి. ఆ రోజు చంద్రుని చూడకుండా అందరూ జాగ్రత్తగా ఉన్నారు. ఇలా కొన్నాళ్లు జరిగింది.

### శ్యమంతకోపాఖ్యానం

ద్వాపర యుగంలో ద్వారకలోనున్న కృష్ణుడి దగ్గరకు నారదుడు వచ్చి ఆ కబురూ, ఈ కబురూ చెప్పి, చంద్రుని మీద శాపం విషయం కూడా చెప్పాడు. "ఆ శాపం పొందిన వినాయక చవితి ఈ రోజే కాబట్టి నేను తొందరగా వెళ్ళాలి" అనేసి స్వర్గానికి వెళ్లిపోయాడు. కృష్ణుడు కూడా ప్రజలందరికీ చంద్రుడ్ని చూడవద్దని చాటింపు వేసాడు. అతనికి పాలంటే ప్రీతి కదా! తనే స్వయంగా పాలుపితుకుదామని, అకాశం కేసి చూడకుండా ఆవు దగ్గర కెళ్ళి పాలు పితుకుతూంటే పాలలో చంద్రబింబం కనిపించింది. 'హతవిధీ! నేనేమీ నీలాప నిందలు పడాలో కదా!' అనుకున్నాడు.

కొన్నాళ్లకు సత్రాజిత్తు శ్రీకృష్ణుడి దగ్గరకి వచ్చాడు. అతని దగ్గర శ్యమంతక మణి ఉంది. అది సూర్యవరం వల్ల పొందాడు. శ్రీ కృష్ణుడది చూసి ముచ్చటపడి తనకిమ్మని అడిగాడు. 'అది రోజుకు ఎనిమిది బారువులు బంగారాన్నిస్తుంది. అలాంటిది ఏ మూరు?డు కూడా వదులుకోడు ' అన్నాడు సత్రాజిత్తు. దాంతో శ్రీకృష్ణుడు ఊరుకున్నాడు. ఒకరోజు సత్రాజిత్తు తమ్ముడు ప్రసేనుడు ఆ మణిని కంఠంలో ధరించి వేటాడడానికి అడవికి వెళ్లాడు. అక్కడ ఒక సింహం ఆ మణిని చూసి మాంసమనుకుని అతనిని చంపి మణిని తీసుకుని పోతూండగా జాంబవంతుడనే ఒక భల్లూకం సింహమును చంపి మణిని తన గుహకు తీసుకుని పోయి తన కూతురికి ఆట వస్తువుగా యిచ్చాడు. ఇదంతా తెలియని సత్రాజిత్తు 'ఇంకేముంది మణి నివ్వలేదని కోపంతో శ్రీకృష్ణుడే నా తమ్ముడ్ని చంపి మణి తీసుకున్నాడని ' చాటింపు వేసాడు. శ్రీ కృష్ణుడు 'తను భయపడినట్టుగా నీలాపనిందలు రానేవచ్చాయి. దానినెలాగైనా రూపుమాపాలి ' అని సంకల్పం చేసి సపరివారంగా అడవిలోకి వెళ్ళి వెతకడం మొదలుపెట్టాడు. అక్కడ ప్రసేనుడి శవం, సింహం అడుగుజాడలు, గుహవైపుకి భల్లూకం అడుగు జాడలు కనిపించాయి. ఆ దారి వెంట పోయి గుహలోకి వెళ్ళి ఉయ్యాలకు కట్టి ఉన్న మణిని తీసుకుని వస్తూంటే ఎవరో వింత మనిషి వచ్చాడని జాంబవతి కేకలు వేసింది. అది విన్న జాంబవంతుడు కోపంగా శ్రీహరి మీదకి యుద్ధానికి దిగాడు. వాళ్ళిద్దరి మధ్య యిరువయ్యెనిమిది రోజులు రాత్రింబగళ్ళు హెూరాహెూరి యుద్ధం జరిగింది. రాను రాను జాంబవంతుడు క్షీణించడం మొదలుపెట్టాడు. అప్పుడతడు తనతో యుద్ధం చేస్తుంది ఎవరో కాదు, త్రేతాయుగంలో రావణాసురుని సంహరించిన శ్రీరామ చంద్రుడే అని గ్రహించాడు. వెంటనే చేతులు జోడించి 'దేవాదిదేవా! ఆర్తజనరక్ష! నిన్ను త్రేతాయుగంలో భక్తజన పాలకులైన శ్రీరామ చంద్రునిగా గుర్తించాను.

ఆ జన్మలో నీవు నా మీద అభిమానంతో కోరిక కోరుకోమంటే, నేను తెలివి తక్కువగా నీతో యుద్ధం చేయాలని కోరుకున్నాను. నీవు ముందు ముందు తీరుతుందన్నావు. అప్పటినుంచీ నీ నామస్మరణ చేస్తూ నీ కోసం ఎన్నో యుగాలుగా ఎదురు చూస్తున్నాను. నాయింటికి వచ్చి నా కోరిక నెరవేర్చావు. ధన్యుడిని స్వామీ! నాలో శక్తి క్షీణిస్తోంది. జీవితేచ్ఛ నశిస్తోంది. నా అపచారం మన్నించి నన్ను కాపాడు. నీవే తప్ప నితః పరంబెరుగనని పరిపరి విధాల ప్రార్థించాడు. శ్రీకృష్ణుడు దయతో జాంబవంతుడి శరీరమంతా తన చేత్తో నిమిరి 'జంబవంతా! శ్యమంతక మణిని అపహరించానన్న నింద వచ్చింది. దాన్ని రూపుమాపడానికి వచ్చాను. నువ్వు ఆ మణినిస్తే నేను వెళ్ళివస్తాను ' అన్నాడు. జాంబవంతుడు సంతోషంగా మణిని, తన కూతురు జాంబవతినీ కూడా కానుకగా ఇచ్చాడు. తనతో వచ్చిన తన బంధుమిత్ర సైన్యంతో, శ్యమంతకమణితో, జాంబవతితో సత్రాజిత్తు దగ్గరకెళ్ళి అందరి సమక్షంలో జరిగింది వివరించాడు. సత్రాజిత్తు పశ్చాత్తాపం చెంది లేని పోని నిందలు వేసినందుకు క్షమాపణ కోరాడు. ఆ పాపపరిహారంగా తన కుమార్తె, సత్యభామని భార్యగా స్వీకరించమని అ మణిని కూడా కానుకగా ఇచ్చాడు. శ్రీకృష్ణుడు సత్యభామని స్వీకరించి, మణిని మృదువుగా తిరస్కరించాడు. ఒక శుభముహుర్తాన శ్రీకృష్ణుడు సత్యభామనీ, జాంబవతినీ పెళ్ళి చేసుకున్నాడు. దానికి వచ్చిన దేవాది దేవతలు, ఋషులు శ్రీకృష్ణునితో 'స్వామీ! మీరు సమర్థులు కనుక నీలాపనిందలు తొలగించుకున్నారు. మాబోటి అల్పుల మాటేమిటి?' అన్నారు. శ్రీహరి వారియందు దయతలిచి 'భాద్రపద శుద్ధ చవితిరోజు ప్రమాదవశాన చంద్ర దర్శనం అయినా, ఆ రోజు ప్రొద్దున గణపతిని యథావిధిగా పూజించి, శ్యమంతకమణి కథను విని పూజాక్షతలు తలమీద వేసుకుంటే ఎటువంటి అపనిందలు పొందరు గాక' అని ఆనతీయగా దేవతలు, మునులు సంతోషించారు.కాబట్టి మునులారా! అప్పటినుంచి ప్రతి సంవత్సరం భాద్రపద శుద్ధ చతుర్థి రోజు దేవతలు, మహర్షులు, మనుష్యులు, అందరూ తమ తమ శక్తి కొద్దీ గణపతిని పూజించి తమ తమ కోరికలను నెరవేర్చుకుంటూ సుఖంగా ఉన్నారు ' అని సూతముని శౌనకాది మునులతో చెప్పారు. ఇది వినాయక మహత్యం

### వినాయక నిమజ్జనం

భాద్రపద శుద్ధ చవితి తరువాత వినాయకుడికి నవరాత్రి పూజలు చేసిన తరువాత, మట్టి వినాయకులను ఆడంబరంగా తీసుకొని వెళ్ళి దగ్గరలో ఉన్న నదిలో కాని సముద్రంలో కాని నిమజ్జనం చేస్తారు.



## రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు.

**వైయస్సార్సీపి రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి.**




**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** విఘ్నాలు తొలిగి విజయాలు చేకూరాలని వైయస్సార్సీపి యువ నాయకులు, రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శు భాకాంక్షలు తెలిపారు.వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు, అన్ని శాఖల అధికారులకు ప్రతి ఒక్కరికి వినాయక చవితి శుభా కాం క్షలు తెలియజేశారు. ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని,అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలని ఆకాంక్షించారు. వినాయక చవితి వేడుకలు, గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు ప్రశాంతంగా, ఆనందంగానిర్వహించుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మట్టి ప్రతిమలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని దేవసాని ఆదిత్య రెడ్డి సూచించారు.

# మట్టి వినాయకుల పంపిణీ చేసిన కందుల చంద్ర ఓబుల్ రెడ్డి



**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని, పర్యావరణ హితాన్ని దృష్టిలో ఉంచుకొని కెఎస్ఆర్ఎం కాలేజ్ ఎన్ఎస్ఎస్ విభాగం, సివిల్ ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం "మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం" ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల విద్యా సంస్థల అధినేత డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ – "పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత. పండుగలను కూడా ప్రకృతికి అనుకూలంగా జరుపుకోవాలి. ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను ఉపయోగించాలి," అని సూచించారు. పర్యావరణ హితం కోరుతూ, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో పదికాలాల పాటు శుభసంపదలు పొందాలని ఆకాంక్షిస్తూ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఐక్యూ ఏసీ డీన్ డా. విజయ కిషోర్, సివిల్ హెచ్ ఓడీ డా. జీ. చెన్నకేశవ రెడ్డి, ఈవెంట్ కోఆర్డినేటర్ పీ. సురేష్ ప్రవీణ్, డిపార్ట్ మెంట్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ విశ్వనాథ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉమ్మడి కడప జిల్లాల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

### డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి



**అట్లూరు, మేజర్‌న్యూస్:** కడప డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఉమ్మడి కడప జిల్లాల ప్రజలకు వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు గణేశుడు మీ అందరి జీవితాలలో వెలుగులు నింపాలని జీవితంలో ఎదురయ్యే అన్ని అడ్డంకులను తొలగించి జీవితంలో మీకు ఎదురయ్యే ప్రతి సవాలను ఎదుర్కొనే జ్ఞానం ధైర్యాన్ని ఆ వినాయకుడు మీ అందరి కుటుంబాలలో కలుగజేయాలని గణేశుని కోరారు

# సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పుత్తా చైతన్య



**కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 17 మందికి రూ. 16.59 లక్షల మొత్తాన్ని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి పంపిణీ చేశారు. మంగళవారం నగర సమీపంలోని బిల్టప్ పుత్తా ఎస్టేట్ టీడీపీ కార్యాలయం లో బాధితులకు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చైతన్య మాట్లాడుతూ.. సొంత నిధులతో వైద్యం చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలవాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా చెప్పిన మాట కోసం నిరుపేదల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నిధులతో నిరుపేద కుటుంబాలను ఆదుకుంటున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# బద్వేల్ రూరల్ సిఐ కృష్ణయ్యను కలిసిన పాలకొండు రాజశేఖర్ రెడ్డి



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండల టిడిపి యువనాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి మంగళవారం బద్వేల్ రూరల్ సీఐ కృష్ణయ్యను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని సిఐ కృష్ణయ్యను కోరారు

# మూడు పంటలకు ఒకసారి భూసార పరీక్ష తప్పనిసరి

### మండల వ్యవసాయ అధికారి సరస్వతి



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** ప్రతి రైతు తమ పొలంలో మూడు పంటలకు ఒకసారి భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి సరస్వతి తెలిపారు మంగళవారం మండల లేటపల్లి మరియు పొడదుర్తి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించచరు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తమ పొలంలో తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని దానిద్వారా పంటల దిగుబడిని పెంచుకోవచ్చు అన్నారు .ప్రతి రైతు మూడు సంవత్సరాలకు ఒకసారి లేదా మూడు పంటలకు ఒకసారి తప్పనిసరిగా భూసార పరీక్షలు చేసుకోవాలని భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువులను వాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో , ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త రైతులకు వరి మరియు వేరుశనగ పంటలలో ఎరువుల యాజమాన్యం సస్యరక్షణ ను గూర్చి వివరించాడం జరిగిందన్నారు. రైతులకు వివిధ పంటలలో పాటించవలసిన మేలైన వ్యవసాయ పద్ధతులను తెలియజేశారు. క్షేత్రస్థాయిలో వరి, మినుము పంటలను పరిశీలించినారు .వరిలో ఆకుల అంచుల నుండి ఎండిపోవుట నారుమడి దశలో మొక్కలు కుళ్ళి ఎండిపోవుట వంటి లక్షణాలను పరిశీలించమన్నారు అనగా వరిలో బ్యాక్టీరియా ఆకుమచ్చ తగులు ఉధృతిని బట్టి,, తెగులు ఐదు శాతం కంటే ఎక్కువైతే నత్రజని వేయడం తాత్కాలికంగా ఆపివేయాలనారు తెగులు ఆశించిన పొలంలో నీటిని ఎక్కువ రోజులు నిలువ ఉంచరాదు పొటాషి ఎరువులను నాటే ముందు అంకురం ఏర్పడే దశలో వాడాలని. వరిలో ఆకుముడుత పురుగును కూడా గమనించమనారు దీనికి ఎకరాకు కాట్రాప్ హైడ్రోక్లోరైడ్ 50 డబ్ల్యుసి పొడిమందు గానీ 400 గ్రాములు లేదా క్లోరాంత నిలిప్రోలు 20 ఎస్సీ 68 గాని లేదా క్లోరోపైరీఫాస్ 20 ఈసీ 2.5 యం.ఎల్ నీటిలో కలిపి పిచికారి చేయాలనారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త కృష్ణప్రియ అధికారి పద్మజ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకురాలు షర్మిల,వెటర్నరీ అసిస్టెంట్ కీర్తన మరియు రైతులు పాల్గొన్నారు.

# నగరమంతా చవితి శోభ

### గణపతి ప్రతిమలతో నిండిన కూడల్లు – పత్రి, ఫలాలతో కూడళ్ళు కళకళ

### నేడు వినాయక చవితిని ఘనంగా జరుపుకోనున్న ప్రజలు





**కడప రూరల్, మేజర్‌న్యూస్:** వినాయక చవితి పండుగను నేడు ప్రజలు ఘనంగా జరుపుకోనున్నారు. వారం రోజులపాటు వినాయక ఉత్సవ పనుల్లో మునిగితేలిన భక్తులు స్వామివారి పూజలకు సర్వం సిద్ధం చేసుకున్నారు. ఎక్కడ చూసినా స్వామి వారు కొలువుదీరే ప్రత్యేక మండపాలు రకరకాల రూపాల్లో, సెట్టింగులను తలపిస్తున్నాయి. విద్యుత్ కాంతులతో విరాజిల్లడంతోపాటు వీధులు, రోడ్లు, కూడళ్ళు సోబిల్లు తున్నాయి. అన్ని కూడళ్ళు, గణపయ్య మట్టి ప్రతిమలు రంగులు దిద్దుకుని భక్తులను ఆకర్షిస్తున్నాయి. వ్యాపారస్తులు పత్రి, ఫలాలను స్వామివారి ప్రతిమల ప్రాంతంలోనే విక్రయానికి ఉంచారు. భక్తులు పండుగ ఉదయాన్నే స్వామివారికి ప్రత్యేక పూజలు నివాసాల్లో నిర్వహించేందుకు ప్రతిమలను, పత్రి, ఫలాలను వ్యాపారస్తుల నుండి కొనుగోలు చేశారు. పూల దుకాణాలు పలు రకాల పుష్పాలు, పూలమాలలతో కళకళలాడుతున్నాయి. రోజువారి ధరల కంటే అధిక ధరలతో విక్రయించారు. అరటి పిలకలు ఒకటి రూ, 30, జొన్న కంకులు 6 రూ, 100 టెంకాయ రూ, 50, మూర మల్లె రూ, 60, కొన్ని స్వామి పూజకు వినియోగించే పత్రములు రూ, 50 , చెరకు గెడ రూ, 100 ధరలకు భక్తులు వ్యాపారుల నుండి కొనుగోలు చేశారు. కూడళ్ళు కొనుగోలుదారులతో కిక్కిరిశాయి. శుభాలు చేకూర్చి, బుద్ధి, సిద్ధులు ప్రసాదించే వినాయక చవితి పండుగను ఘనంగా ప్రజలు జరుపుకోనున్నారు.

# డి.ఎస్.పి మున్సిపల్ కమిషనర్ల చేతుల మీదుగా మట్టి గణపతుల వితరణ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక వైఎంఆర్ కాలనీకి చెందిన గణపతి సేవా సంఘం సౌజన్యంతో శ్రీ అరబిందో ఇంటిగ్రల్ పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన 1000 మట్టి గణపతి విగ్రహాలను ముఖ్య అతిథులుగా హాజరైన ప్రొద్దుటూరు డిఎస్పి పూతి భావన మున్సిపల్ కమిషనర్ సి రవిచంద్ర రెడ్డి చేతుల మీదుగా హిందు బంధువులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా సనాత సనాతన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు సాక్ష్యం లా పరమ పవిత్రమైన భూగర్భ జనితమైన మట్టితో తయారు చేయించిన గణపతి ప్రతిమలను అందజేసి సమాజ శ్రేయస్సును కాంక్షించి గణపతి సేవా సంఘం చేసే ఈ కార్యక్రమం అభినందనీయం ఆదర్శనీయమని తెలిపారు. విశిష్ట అతిథులుగా హాజరైన డాక్టర్ నాగ దస్తగిరి రెడ్డి డాక్టర్ వైవి స్వరూప్ కుమార్ రెడ్డి డాక్టర్ టి డి వరుణ్ కుమార్ రెడ్డి లు మాట్లాడుతూ సమాజం యొక్క క్షేమాన్ని కాంక్షించి నాటి మన పూర్వీకుల సాంప్రదాయాలను ప్రస్తుత ఆధునిక సమాజానికి ఆచరణాత్మకంగా పరిచయం చేస్తూ సమస్త జీవరాశి మనుగడకు ఆధారము జీవనాధారమైన ప్రకృతి వరప్రసాధిని భూమాత గర్భ జ నితమైన మహిమాన్వితమైన మట్టితో రూపొందించిన గణపతి ప్రతిమలను అందజేస్తూ సమాజానికి దిశా నిర్దేశం గావిస్తున్న గణపతి సేవా సంఘం ప్రతినిధులు కౌన్సిలర్ వి మురళీధర్ రెడ్డి పర్యావరణ మిత్ర రోటేరియన్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి రామకృష్ణ జ్యువెలర్స్ అధినేత పాలగిరి రామకృష్ణారెడ్డి వ్యాపారి ఎం రజినీకాంత్ రెడ్డి అభినందనీయులని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరబిందో ఇంటిగ్రల్ పాఠశాల కరస్పాండెంట్ కాశీ ప్రసాద్ రెడ్డి యాజమాన్య కమిటీ సభ్యులు ముడియం జగదీష్ ప్రధానోపాధ్యాయురాలు ప్రియం జ్యోతి వ్యాయామ ఉపాధ్యాయులు సాయి మానవతా జిల్లా ప్రతినిధి రమణారెడ్డి త్రీ టౌన్ సిఐ వేణుగోపాల్ సూర్యనారాయణ రెడ్డి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పుర ప్రముఖులు హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అట్లూరు మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండల వైసిపి అధ్యక్షుడు ముడమాల ప్రభాకర్ రెడ్డి అట్లూరు మండల ప్రజలకు నేడు వినాయక చవితి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకుడు మీ అందరి కుటుంబాలలో క్షేమ, స్థైర్య, విజయాలతో ఆయురారోగ్యాలను కలిగి ఉండి అష్టైశ్వర్యాలతో భోగభాగ్యాలను ప్రసాదించాలని జీవితంలో అన్ని అడ్డంకులను తొలగించి మీరు అనుకున్న ప్రతి లక్ష్యం చేరుకోవాలని ఆకాంక్షించారు